నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
బుధవారం 19 ఫిబ్రవరి 2025 13 పేజీలు

# ఎరువులు అందక అన్నదాతల ఆందోళన

- ఈ ఏడాది పెరిగిన మొక్క జొన్న తగ్గిన వరి సాగు
- సకాలంలో ఎరువులు అందక అన్నదాతల ఇబ్బందులు
- కృత్రిమ కొరత సృష్టిస్తున్న ప్రైవేటు వ్యాపారులు
- పట్టించుకోని అధికారులు





2లో

సూర్యరాయికల్



ఆరుగలం కష్టించి,పండించే పంటలకు ఆదిలోనే హంసపాదు ఎదురైనట్లు ఎరువుల కొరత ఎదురవడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ఓ పక్క అన్నదాతలు వరికి సరైన మద్దతు ధర లభించకపోవడంతో,మొక్కజొన్న వైపు మొగ్గు చూపడంతో రైతుల కష్టాలు అన్ని ఇన్ని కావు. కష్టించి పండించే పంటకు మద్దతు ధర కోసం ఆశపడే రైతన్నకు అధికారుల అలసత్వం వల్ల అడియాసలు మిగులుతున్నాయి అనడానికి ఎరువుల కొరతే నిదర్శనం.



### ప్రభుత్వ లక్ష్యాలను

## అధికారులు నెరవేర్చాలి..

- రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి
- నిరంతరాయంగా విద్యుత్ సరఫరా కొనసాగించాలి
- రైతు భరోసా పై గ్రీవెన్స్ సెల్‌ను జిల్లాలలో ఏర్పాటు చేయాలి
- వేసవిలో త్రాగు నీటి సరఫరా ఇబ్బందులు రాకుండా చర్యలు
- ఎన్నికల కోడ్ తర్వాత రేషన్ కార్డుల పంపిణీలకు సన్నద్ధం కావాలి

సూర్య కరీంనగర్ ప్రతినిధి

ప్రభుత్వ లక్ష్యాలను అధికారులు నెరవేర్చాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. మంగళ వారం రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి ప్రభుత్వ కార్యక్రమాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.త్రాగు నీటి సరఫరా, రబీ పంటలకు సాగు నీరు , డిమాండ్ కు అనుగుణంగా విద్యుత్ సరఫరా, రేషన్ కార్డుల దరఖాస్తుల ధ్రువీకరణ, రైతు భరోసా (మిగతా 2లో)





### జూట మాటలు చెప్పి

## కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది

సూర్య కరీంనగర్ ప్రతినిధి 2లో



- జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు, టీచర్స్ కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలి
- బిజెపి పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి

### మహా శివరాత్రి నిర్వహణపై

## సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ

సూర్య వేములవాడ 2లో

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- సీఎం రేవంత్ రెడ్డికి ఆహ్వాన పత్రిక



# ప్రభుత్వ లక్ష్యాలను అధికారులు నెరవేర్చాలి..

**(మొదటి పేజీ తరువాయి)**



పథకాల అమలు పై ముఖ్య కార్యదర్శి సుదీర్ఘంగా చర్చించి కలెక్టర్లకు పలు సూచనలు జారీ చేశారు. విద్యుత్ పై రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ గత సంవత్సరం మార్చి నెలలో వచ్చిన అత్యధిక విద్యుత్ డిమాండ్ 15 వేల 623 మెగా వాట్లు ప్రస్తుతం ఫిబ్రవరి మాసంలోనే వస్తుందని అన్నారు. 17 వేల మెగా వాట్ల పీక్ డిమాండ్ వచ్చిన సరఫరా చేసే విధంగా ఏర్పాట్లు జరిగాయని సీఎస్ తెలిపారు. వ్యవసాయం, గృహాలు, పరిశ్రమలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా కొనసాగాలని, అవసరమైన మేర విద్యుత్తు అందుబాటులో ఉన్నందున ఎక్కడ ఎటువంటి లోటు రావడానికి వీలు లేదని సిఎస్ పేర్కొన్నారు. వ్యవసాయ యోగ్యమైన భూమికి రైతు భరోసా పథకం అమలుకు ప్రభుత్వం నిర్ణయించిందని, ఇప్పటి వరకు 3 ఎకరాల వరకు రైతులకు ఎకరానికి 12 వేల రూపాయలు చొప్పున పెట్టుబడే సహాయం అందిందని, 63% పట్టాదారులు సహాయం పొందారని అన్నారు. ప్రజా పాలన గ్రామ సభలలో కొన్ని సర్వే నెంబర్ లలో కొంత మేర సాగు భూమి వ్యవసాయేతర భూమి గా నమోదైందని తమ దృష్టికి తీసుకుని వచ్చారని, నేడు వాటిని సరి చేసే అవకాశం రైతు భరోసా పోర్టల్ లో అందించామని అన్నారు.యాసంగి పంటకు అవసరమైన ఎరువులు సంపూర్ణంగా అందుబాటులో ఉన్నాయని, జిల్లాలలో ప్రతి మండలంలో అవసరమైన ఎరువుల స్టాక్ ఉండే విధంగా కలెక్టర్ పర్యవేక్షించాలని అన్నారు. జిల్లాలలో ఎక్కడైనా అవసరం ఉంటే వెంటనే సంప్రదించాలని, ఎక్కడైనా ప్యాక్ (పి.ఎ.సి.ఎస్) దగ్గర స్టాక్ లేకపోతే వెంటనే స్టాక్ అందించేలా చూడాలని అన్నారు.ఎస్సారెస్పీ సాగు నీరు అందే కరీంనగర్, పెద్దపల్లి, వరంగల్ సూర్యాపేట, మహబూబాద్ జిల్లాలలో కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ వహించి రాబోయే మూడు వారాలపాటు అప్రమత్తంగా ఉంటూ పంటలు కాపాడేందుకు కృషి చేయాలని అన్నారు. ప్రజా పాలన అర్జీలు, గ్రామ సభలలో వచ్చిన దరఖాస్తులు, మీసేవ కేంద్రాల ద్వారా వచ్చిన దరఖాస్తులు అన్నింటిని పరిశీలించి రేషన్ కార్డులు జారీ ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న ప్రజలు మరొకసారి మీసేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని, ఆ దిశగా ప్రజలకు అవగాహన కల్పించాలని సిఎస్ తెలిపారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ లేని ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ , మహబూబ్ నగర్ జిల్లాలలో నూతన రేషన్ కార్డుల జారీ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత మిగిలిన జిల్లాలో కొత్త కార్డుల జారీ చేయాలని అన్నారు. రేషన్ కార్డులో స్మ్రూటిని ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని ప్రభుత్వం మార్గదర్శకాలు ప్రకారం అర్హులైన అందరికీ రేషన్ కార్డులు అందేలా చూడాలని సిఎస్ తెలిపారు. జిల్లాలలో ఉన్న రెసిడెన్షియల్ పాఠశాలలో సంక్షేమ హాస్టల్స్, కస్తూర్బా గాంధీ విద్యాలయాలను నిరంతరం తనిఖీ చేస్తూ అక్కడ విద్యార్థులకు అవసరమైన వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలో తనిఖీలలో ఎదురయ్యే అనుభవాల పై నివేదిక అందించాలని సి ఎస్ తెలిపారు.కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పేయి, వ్యవసాయ, విద్యుత్, మున్సిపల్, నీటిపారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు.

**అధికారులతో కలెక్టర్ సమీక్ష**

వీడియో కాన్ఫరెన్స్ ముగిసిన అనంతరం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి విద్యుత్, మున్సిపల్, వ్యవసాయ, ఇరిగేషన్ అధికారులతో సమావేశం నిర్వహించారు. యాసంగి పంటకు నిర్దిష్ట ప్రణాళిక ప్రకారం చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించాలని అన్నారు. వేసవిలో నగరం తో పాటు గ్రామాల్లో తాగునీటి సరఫరాకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఏవైనా మరమ్మతులు ఉంటే పూర్తి చేయాలని సూచించారు. సబ్ స్టేషన్ వారీగా ప్రతిరోజు విద్యుత్ వినియోగానికి సంబంధించిన నివేదికను సమర్పించాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు.

# ఎరువులు అందక అన్నదాతల ఆందోళన..!

**సూర్య,రాయికల్**

రాయికల్ మండలం లో 32 గ్రామాలు ఉండగా ప్రభుత్వ ఆధీనంలో పనిచేసే ఐదు సహకార సంఘాలు ఉండగా, 10 ఎరువుల గోదాంలో ఉన్నాయి.కాగా ఈ సీజన్లో దాదాపు రాయికల్ మండల వ్యాప్తంగా 16,570 హెక్టార్లకు పైగా వరి సాగు చేయగా,మొక్కజొన్న 5600 పైచీలకు పైగా హెక్టార్లలో రైతులు పంట సాగు చేశారు. కానీ పంటలకు సరిపడా ఎరువులను సమకూర్చడంలో అధికారులు విఫలమయ్యారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. రైతులు సాగు చేసే పంటల వివరాలు ముందస్తుగానే సేకరించి,తదనుగుణంగా ప్రభుత్వానికి ఎరువుల కోసం నివేదిక పంపాల్సిన అధికారులు విధుల పట్ల అలసత్వం వహించడం వల్లే రైతులకు సకాలంలో ఎరువులు అందడం లేదని వివిధ పార్టీల నాయకులు ఆరోపిస్తున్నారు .వరి,మొక్కజొన్న పంటల దిగుబడి కోసం రైతులు అధికంగా యూరియా మందులపై ఆధారపడి ఉన్నారు. పంట సాగులో ప్రధానంగా సేంద్రియ ఎరువులతో పాటు రసాయనికంగా పంటలు ఎదుగుదల కోసం యూరియాను రైతులు విరివిగా ప్రస్తుతం వాడుతున్నారు. కాలానుగుణంగా మారే పరిస్థితిల ప్రకారం పంటల యొక్క దిగుబడి అధికంగా రావడం కోసం రైతులు సైతం యూరియా ఎక్కువ వాడకం చేయడంతో మార్కెట్లో యూరియా యొక్క డిమాండ్ ఎక్కువ పెరిగింది. దీనికి అనుగుణంగానే పంటల సాగు అధికం కావడం, పంటలకు తగ్గట్టు రైతులు ఎరువులను వాడడం,అధికారులు గుర్తించకపోవడంతో ఎరువుల కొరత తీవ్రంగా కనిపిస్తున్నది. చిన్న సన్నకారు రైతులకు యూరియ ఎరువులు అందాలంటే గగనంగా మారింది. ఓ పక్క ప్రభుత్వ ఆధీనంలో పనిచేసే సొసైటీలను ఎరువులు అందకపోవడంతో ప్రైవేట్ వ్యాపారులు ఇష్ట రాజ్యాంగ ప్రవర్తిస్తూ అందిన కాడికి దోచుకుంటున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఒక్కో యూరియా బ్యాగు తీసుకోవాలంటే ఎక్కువ డబ్బులు చెల్లించడంతోపాటు అదనంగా వ్యాపారులకు లాభం చేసే ఇతర మందులను అంటగట్టుతూ అందిన కాడికి దోచుకుంటున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని గ్రామాలలో యూరియా కోసం రైతులు పడిగాపులు కాస్తూ పట్టా పాస్ పుస్తకాలను క్యూ లైన్ లో పెడుతూ గంటల తరబడి వేచి చూస్తున్నా చివరికి యూరియా అంధక అడియాశ మిగులుతున్నాయని వాపోతున్నారు.ఇటీవల కొన్ని గ్రామాలలో యూరియా కోసం పలు సొసైటీల వద్ద రైతులు పడిగాపులు కాసి,ఎరువులు అందకపోవడంతో అల్లర్లు చోటు చేసుకున్న ఘటనలు ఎన్నో ఉన్నాయి.

**రైతులు మోతాదుకు మించి ఎరువులను వాడడం వల్లే కొరత.**

**- మండల వ్యవసాయ అధికారి ముక్తేశ్వర్**

రైతులు ఏ సీజన్లో అధిక దిగుబడి కోసం మోతాదుకు మించి ఎరువులను వాడడం వల్లే ప్రస్తుతం ఎరువుల కొరత ఏర్పడుతున్నదని మండల వ్యవసాయ అధికారి ముక్తేశ్వర్ తెలిపారు.వరి పంటకు ఎకరాకు నాలుగు నుండి ఐదు యురియా బస్తాలను వాడాల్సి ఉండగా,అధిక మొత్తంలో వాడుతున్నారని,అలాగే మొక్కజొన్నకు మోతాదుకు మించి 12 నుండి 15 బస్తాలను అధికంగా వాడడం వల్ల ప్రస్తుతం యూరియా కొరత ఏర్పడుతున్నదని ఆయన తెలిపారు. ఏది ఏమైనాప్పటికీ రైతుల యొక్క పరిస్థితులకు అనుగుణంగా జిల్లా,మండల అధికారులు,నాయకులు పంటల్లో అధిక దిగుబడి కోసం, రైతులకు అవసరమైన ఎరువులైన యూరియాను అందుబాటులో ఉంచాల్సిన అవసరం అధికారుల పైన ఎంతైనా ఉన్నదని రైతు సంఘాల నాయకులు పేర్కొంటున్నారు.లేనియెడల రైతుల ఆధ్వర్యంలో ఆందోళన చేయడానికి సిద్ధమని నాయకులు పేర్కొంటున్నారు.

**రైతులకు ఎరువుల అందించడంలో అధికారులు విఫలం.**

**- గోనె విష్ణు రైతు రామాజీపేట**

రైతులమైన మేము అధిక దిగుబడి కోసం ఓ పక్క సేంద్రియ ఎరువులను వాడుతూనే, రసాయన ఎరువులైన యూరియా కోసం సహకార సంఘాల వద్ద పడిగాపులు కాస్తే, కనీసం ఒక్క యూరియా బస్తా కూడా దొరకడం లేదు. ఇదేంటి అని ప్రశ్నిస్తే మీ ఇష్టం ఉన్న కాడ చెప్పు కొండని రైతులను దుర్భాసలాడుతున్నారు. రైతుల యొక్క పరిస్థితి ఎవరికి చెప్పాలో తెలియక అవస్థల పాలవుతున్నాం ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులకు సకాలంలో యూరియా బస్తాలను అందివ్వాలి.



# జూట మాటలు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

అసెంబ్లీ ఎన్నికల్లో గెలవడానికి కోసం కాంగ్రెస్ జూట మాటలు చెప్పిందనీ, ఆచరణ సాధ్యం కానీ , అమలు చేయలేని హామీలు వాగ్దానాలతో అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని , అందుకే కాంగ్రెస్ ప్రభుత్వానికి జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని , బిజెపి పట్టభద్రుల, టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థులు అంజిరెడ్డి, మల్కకొమురయ్య లకు మొదటి ప్రాధాన్యత వేసి గెలిపించాలని బిజెపి పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి కోరారు. బిజెపి తాజా మాజీ కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున స్థానిక బిజెపి ముఖ్య నేతలు మరియు గ్రాడ్యుయేట్స్ తో ఎమ్మెల్సీ ఎన్నిక నిర్వహణ సమావేశం జరిగింది. అనంతరం కరీంనగర్ ఎమ్మెల్సీ ఎన్నికల కార్యాలయంలో జరిగిన మీడి యా సమావేశంలో కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడారు. పట్టభద్రులను, ఉద్యోగ ఉపాధ్యాయులను మోసం చేసిన గత బిఆర్ఎస్ ప్రభుత్వం నేడు ఎన్నికల్లో పోటీ చేసే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పట్టభద్రుల, టీచర్స్ ల సమస్యలను గాలికి వదిలేసిందన్నారు. ముఖ్యంగా నిరుద్యోగులకు కాంగ్రెస్ హామీ నిరుద్యోగ భృతి రూపాయలు 4000 నేటికీ ఇవ్వలేని పరిస్థితిలో ఉంద న్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 14 నెలలు అవుతుందని , ఒక్కో నిరుద్యోగికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం రూ. 56000 బాకీ పడిందన్నారు. పట్టభద్రులకు ఎలాంటి ఉపాధి చూపెట్టకుండా, నిరుద్యోగ భృతి కూడా ఇవ్వని కాంగ్రెస్ సర్కార్ పట్ల పట్టభద్రులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారన్నారు. నిరుద్యోగ పట్టభద్రులను మోసం చేసిన కాంగ్రెస్ కు ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. విద్యార్థుల, ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కొట్లాడింది కేవలం బిజెపి యే అన్నారు. అందుకే జరగబోయే ఎన్నికల్లో బిజెపి గ్రాడ్యుయేట్స్ , టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థులు అంజిరెడ్డి, మల్క కొమురయ్యలను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రధానంగా టీచర్ ఏమ్మెల్సీ ఎన్నికల్లో రెండు పార్టీ లు ముందే ఓటమి చెందాయనీ, ఆ రెండు పార్టీలకు అభ్యర్థి కరవయ్యారనీ ఎద్దేవా చేశారు. బిజెపి మోదీ ప్రభుత్వ పాలనలో పదేళ్లు లో భారత్ వేగంగా అభివృద్ధి చెందుతుందనీ, .అంతర్జాతీయ స్థాయి లో భారత్ ఖ్యాతి పెరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధుల తో నే రాష్ట్ర ప్రభుత్వం నడుస్తుం దనీ, .కేంద్రం ఇచ్చే నిధులు రాష్ట్ర ప్రభుత్వం పక్కదారి పట్టిస్తుందన్నారు. అన్ని వర్గాల సంక్షేమం అభివృద్ధి కోసం , దేశాభివృద్ధి కోసం బిజెపి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందన్నారు.బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు, మాజీ మేయర్ సునీల్ రావు, డి శంకర్ మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిల రమేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగారి రాజేంద్రప్రసాద్ బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ మాడ వెంకట్ రెడ్డి కటకం లోకేష్ పాదం శివరాజ్ మాజీ కార్పొరేటర్ పెద్దపల్లి జితేందర్

# మహా శివరాత్రి నిర్వహణపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ

**సూర్య వేములవాడ**

వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఈ నెల 25 నుం చి 27 వరకు ఎంతో వైభవోపేతంగా నిర్వహించే మహా శివరాత్రి జాతర వేడుకలకు రావాల్సిందిగా కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క,మంత్రులు శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్, కోమటిొ ఒడ్డి వెంకటరెడ్డి,ఎమ్మెల్సీ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఎంపీ, ఎమ్మెల్యే లకు రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీని వాస్, ఆలయ అర్చకులు,అధికారులు మహాశివరాత్రి ఆహ్వాన పత్రికను మంగళవారం అందజేశారు. అనంతరం ఆలయ అర్చకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి రాజన్న ప్రసాదం అందజేసి వేదో ఆశీర్వచనం అంద జేశారు.

**ఆలయ విస్తరణ పనులపై సీఎం ఆరాలి**

రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపడుతున్న రాజన్న ఆలయ విస్తరణ అభివృద్ధి పనులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరా తీయగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పనులు టెండర్ దశలో ఉన్నాయని వివరించారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వంలో లాగా పనుల్లో జాప్యం చేయకుండా ఆలయం విస్తరణ పనులను వేగవంతం చేయాలని, రాజన్న దర్శనానికి వచ్చే భక్తులకు మెరుగైన దర్శనం కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వేములవాడ ప్రజలు రాజన్న భక్తులు ఎంత కాలం నుంచి ఎదురు చూస్తున్నా రోడ్డు వెడల్పుకు సంబంధించి భూ సేకరణ కోసం నిధులు విడుదల చేయాలని సంబంధిత అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు.

**మహాశివరాత్రికి ఘనంగా ఏర్పాట్లు చేయాలి**

మహాశివరాత్రి జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈవో కే వినోద్, ఏఈఓ బ్రహ్మన్న గారి శ్రీనివాస్,అర్చకులు చంద్రగిరి శరత్, గోపన్న గారి చందు, మామిడిపల్లి శరత్,వెంకన్న తదితరులు ఉన్నారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

బుధవారం 19 ఫిబ్రవరి 2025



# రాష్ట్ర అభివృద్ధి కేసీఆర్‌దే

**- భారత రాష్ట్ర సమితి జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య**

**సూర్య సిరిసిల్ల టౌన్**

గత పదేళ్లలో సిరిసిల్లలో జరిగిన అభివృద్ధిని చూసి ఓర్వలేక కాంగ్రెస్ పార్టీ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని,రానున్న ఎన్నికల్లో ప్రజలే కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్తారని భారత రాష్ట్ర సమితి జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి అన్నారు. సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి మాట్లాడుతూ కెసిఆర్ హయంలో జరిగిన అభివృద్ధిని చూసి ఓర్వలేక కాంగ్రెస్ పార్టీ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు.కాలేశ్వరం జలాలను సిరిసిల్ల మానేరు బ్రిడ్జి కిందికి తీసుకువచ్చిన విషయం ఈ ప్రాంత ప్రజలందరికీ తెలుసని,దీనిని కప్పి




పుచడానికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,సిరిసిల్ల నియోజకవర్గం ఇంర్జ్ కేకే మహేందర్ రెడ్డిలు తప్పుడు ప్రకటనలు చేస్తూ ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలను నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరన్నారు.జరిగిన అభివృద్ధి కళ్ళ ముందు కనిపిస్తుంటే ఇది మేమే చేస్తున్నా మని కాంగ్రెస్ నాయకులు చెప్పుకోవడం సిగ్గు చేటు అన్నారు.ఇక్కడి నేత కార్మికులను ఆదుకోవ డానికి గత ప్రభుత్వం ఏటా 350 కోట్లు కేటా యిస్తే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఒక్క రూపాయి కూడా కేటాయించలేదన్నారు.పాత బకాయిలు ఇంకా చెల్లిస్తూనే ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో ప్రాజెక్టులు నిర్మించి రైతు లకు నిరంతరం నిరంధించిన గొప్ప దార్శనికుడు కేసీఆర్ అని కొనియాడారు. గతంలోనే మల్కపేట రిజర్వాయర్ ట్రాయల్ రన్ ప్రారంభించడం జరిగిందని,ఇప్పుడు కాంగ్రెస్ నాయకులు వచ్చి మేమే నిరంధిస్తున్నామని ఎల్లారెడ్డిపేట,వీర్నపల్లి మండల ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తోట ఆగయ్య,జిందం చక్రపాణిలు అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, కుంభాల మల్లారెడ్డి, వెంగళ శ్రీనివాస్,గజబింకార్ రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులు, ఇంటర్మీడియట్‌కు ప్రభుత్వ కళాశాలలో చేరండి

**ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ దేవరాజు**

**సూర్య, ఇల్లంతకుంట**

పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఉత్తీర్ణత తరువాత ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరండి ప్రవైట్ కళాశాలలకు దీటుగా ప్రత్యేక తరగతుల విద్య వుంటుందని ధీటుగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ దేవరాజు అన్నారు. మంగళవారం అడ్మిషన్ డ్రైవ్‌లో భాగంగా ప్రిన్సిపల్ దేవరాజు ఆధ్వర్యంలో కళాశాల అధ్యాపకులు కలిసి మండల కేంద్రమైన ఇల్లంతకుంట, వల్లంపట్ల, కందికట్కూరు, పొత్తురు, గాలిపల్లి గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు ఇల్లంతకుంట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రభుత్వం కల్పించిన వసతులను,సౌకర్యాల గూర్చి విద్యార్థులకు తెలుపుతూ ఎస్ ఎస్ సి టైం టేబుల్, కళాశాలలో వుండి వున్న వాటిని



ముద్రించిన పత్రాలను అందజేశారు. ఇల్లంత కుంట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రత్యేక తలు, సువిశాలమైన తరగతి గదులు, ప్రతి తరగతి గదిలో విద్యార్థులకు అనుగుణంగా సదుపాయాలు,బాలుర, బాలికలకు వేరువేరుగా క్రీడా సామాగ్రితో పాటు 20 నుంచి 25 సం.రాల అర్హత అనుభవం కలిగిన అధ్యాపక బృందంచే కార్పొరేట్‌కు ధీటుగా బోధన ఉంటుందన్నారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ, అంగవైకల్యం విద్యార్థులకు స్కాలర్షిప్ లు ప్రభుత్వం వారి వారి ఖాతాల్లో జమ చేస్తుందని, ఎన్ ఎస్ ఎస్ కార్యక్రమాలతో సమాజ సేవ అలవాటు పడేలా వుంటుందన్నారు.గత సంవత్స రాల నుండి ఇంటర్మిడియట్‌లో ఉన్నత మార్కుల ఫలితాలు సాధించిన ఘనత వుందన్నారు. పాఠశాల ల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయు లు అవగాహన కల్పించి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరే విధంగా చొరవ చూపాలని కోరారు.



# బీసీ సాధికారత సంఘం నేతల పరామర్శ

**సూర్య వేములవాడ**

వేములవాడ అర్బన్ మండలంమల్లారం గ్రామానికి చెందిన వేములవాడ మండల రూరల్ బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు లింగంపల్లి దేవయ్య లింగంపల్లి రాజయ్య అనారోగ్యంతో మృతి చెందగా, రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్య, ఉమ్మడి కరీం నగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ మంగళవారం పరామర్శిం చారు. ఈ సందర్భంగా లింగంపల్లి రాజయ్య చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి



కలగాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.రాజన్న సిరిసిల్లా జిల్లా బీసీ సాధికారిత సంఘం ఉపాధ్యక్షుడు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ వేములవాడ కమిటీ ఉపాధ్యక్షులు గోగికారి సత్యం గుండె పోటుతో మృతి చెందడం బాధాకరమని, సత్యం అకాల మృతి పట్ల కొండ దేవయ్య, పొలాస నరేందర్ లు దిగ్భ్రాంతి వ్యక్తం చేసారు. సత్యం మృతికి సంతాపం ప్రకటించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ నేతలు మారం కుమార్, జిల్లా బీసీ సాధికారిత సంఘం ఉపాధ్యక్షులు తూపుకారి సత్తయ్య, పట్టణ బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు ఇల్లందుల వెంకటేష్, బీసీ సాధికారిత సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి కొండ కనకయ్యా, జిల్లా బీసీ సాధికారిత సంఘం కార్యదర్శి ఉయ్యాల భూమయ్య, జిల్లా కార్యదర్శి బీసీ సాధికారిత సంఘంతో పాటుగా తదితరులు పాల్గొన్నారు.

# కొదురుపాకలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన డి ఎం హెచ్ ఓ

**సూర్య బోయినపల్లి**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ రజిత బోయినపల్లి మండలంలోని కొదురుపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను జాతీయ ఆరోగ్య కార్యక్రమాల రిపోర్టులను పరి శీలించినారు. మాత శిశు ఆరోగ్య కార్యక్రమం, ఎన్ సి డి (క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్, నోటి క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్), రక్తపోటు మధుమేహం, టిబి, లెప్రసీ, లాంటి కార్యక్రమములను లక్ష్యాలు



సాధించాలని, సాధారణ ప్రస వాలు జరుగునట్లు ప్రోత్స హించి మాతా శిశు మరణా లు తగ్గించాలని ఈ సంద ర్భంగా సూచించినారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిని డాక్టర్ ప్రియాంక, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## రాజన్న భక్తుల సౌక్యార్థం మహా శివరాత్రికి బ్రేక్ దర్శనం

**సూర్య వేములవాడ**



వేములవాడ పట్టణంలో జరిగే మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తుల సౌకర్యార్థం 300 రూపాయలతో కూడిన ప్రత్యేకమైన బ్రేక్ దర్శనం కల్పించ నున్నారు. ఈ సందర్భంగా బ్రేక్ దర్శన క్యూలైన్లను ఆలయ ఈఈ రాజే శ్వర్, డీఈ మైపాల్ రెడ్డి, ఏఈ రామ్ కిషన్ రావు మంగళవారం పరిశీ లించారు. స్వామి వారి దర్శనానికి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## విలేఖరుల శ్రమదానం

**- గుంతను పూడ్చిన విలేఖరులు**

**సూర్య, ఎల్లారెడ్డిపేట**






పదిర బ్రిడ్జిపై పెద్ద గుంత ఏర్పడి నిత్యం ప్రయాణికులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇది గమనించిన ఎల్లారెడ్డిపేట జర్నలిస్టులు ప్రెస్ క్లబ్ అధ్య క్షులు గౌరీ శంకర్ ఆధ్వర్యంలో శ్రమదానం చేశారు. రోడ్డుపై ఉన్న గుంత ను సిమెంట్ కాంక్రీట్‌తో పూడ్చివేశారు.ఈ సందర్భంగా గౌరి శంకర్ మాట్లాడుతూ బ్రిడ్జి పైన పెద్దగుంత ఏర్పడడంతో వస్తూ వెళ్లే వాహన దారులు గుంతల్లో పడి గాయాలపాలయ్యారన్నారు. దీంతో ప్రెస్ క్లబ్ సభ్యు లు అందరు కలిసి గుంతను పూడ్చినట్లు తెలిపారు. ప్రెస్ క్లబ్ సభ్యులను పలువురు అభినందించారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

**- తహసిల్దార్ జయంత్ కుమార్**

**సూర్య తంగళ్ళపల్లి**



అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తే ఎంతటి వారైనా సరే ఉపేక్షించే ప్రసక్తి లేదని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ జయంత్ కుమార్ అన్నారు.తంగళ్ళపల్లి మండలం కస్బే కట్కూర్ లో తెల్లవారుజామున అక్రమంగా,అనుమతులు లేకుండా మానేరు వాగు నుండి ఇసుక రవాణా చేసి, డంపు చేసిన ఇసుక ను తహసిల్దార్ జయంత్ కుమార్ పరిశీలించారు.అక్రమ ఇసుక రవాణాపై ప్రభుత్వం కఠిన ఆదేశాలు జారీ చేయడంతో అధికారులు ఆ దిశగా పకడ్బ ందీ చర్యలు చేపట్టారు.మండల వ్యాప్తంగా మానేరు వాగు నుంచి అక్రమం గా ఇసుక తరలించకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటు న్నారు.ఇసుకను అక్రమ రవాణా చేయకుండా, మానేరు వాగులోకి ట్రాక్టర్లు వెళ్లకుండా ఉండేందుకు మానేరు వాగు వద్ద జెసిబితో కందకం తవ్వించారు.

## కులగణన రీసర్వేలో కేటీఆర్ పాల్గొనాలి

**- పర్ష హనుమాన్లు**

**సూర్య సిరిసిల్ల టౌన్**



తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న కులగణన రిసర్వేలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొనాలని పర్ష హనుమాన్లు విజ్ఞప్తి చేశారు.రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని బీసీ భవన్‌లో హర్ష హనుమాన్లు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.హనుమాన్లు మీడియాతో మాట్లాడు తూ గతంలో విద్యా ఉద్యోగ ఆర్థిక రాజకీయ కులగణలో మాజీ మంత్రి కేటీఆర్ పాల్గొనలేదనే అపవాదును తొలగించుకునేందుకు రిజర్వేషన్ మంచి అవకాశమని పర్ష హనుమాన్లు అన్నారు.కేటీఆర్ కులగణలో పాల్గొని మీడియా మాధ్యమాదుల ద్వారా విడుదల చేయాలన్నారు.

## కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి మద్దతుగా ప్రచారం

**సూర్య గంభీరావుపేట**



కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాల ని మండల కేంద్రంలో మంగళవా రం కాంగ్రెస్ పార్టీ మండల అధ్య క్షుడుహమీద్ స్థానిక నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయా లని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ సిరిసిల్ల ఇంచార్జి ఆనంద్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

## జగిత్యాల

బుధవారం 19 ఫిబ్రవరి 2025



# బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్

## - అదనపు కలెక్టర్ బి ఎస్ లత

**సూర్య జగిత్యాల**

బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ అని అదనపు కలెక్టర్ రెవెన్యూ బి.ఎస్.లత అన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు మంగళవారం జగిత్యాలలోని బంజారా భవన్‌లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతోత్సవ వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా





అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జీవితం సర్వ మానవాలికి ఆదర్శమైనదన్నారు. వీరి జయంతిని పురస్కరించుకొని ఫిబ్రవరి 15 న తెలంగాణ ప్రభుత్వం బంజారాల కమ్యూనిటి ఉద్యోగులకు సెలవు ప్రకటించిందన్నారు. సమస్త జీవకోటికి మాతృరూపం అమ్మ భవాని అని, అమ్మను పూజించాలని, కాని ఫలితం ఆశించవద్దని బంజారాలకు సేవాలాల్ మహారాజ్ బోధించినారని తెలిపారు. సంత్ సేవాలాల్ మహారాజ్ హింస పాపమని, మత్తు, ధూమపానం శాపం అని హితవు పలికినారన్నారు. వీరు బంజారా జాతికే కాదు యావత్తు ఇతర కులాలకు ఆదర్శ పురుషుడయ్యారని కొనియాడినారు. సంత్ సేవాలాల్ మహారాజ్ ప్రజల మేలు కోసం అనేక ఉద్యమాలు చేసినారని ఈ సందర్భంగా తెలియ జేసినారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కె. రాజ్ కుమార్, జిల్లా విద్యాధికారి బి.రాము, టిఎస్ ఎన్పిడిసిఎల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ సాలియా నాయక్, డివిజనల్ ఇంజనీర్ జవహర్ నాయక్, జగిత్యాల తహశీల్దార్ రాం మోహన్, జగిత్యాల మండల పరిషత్ అభివృద్ధి అధికారి వాసవి, వివిధ శాఖల ఉన్నతాధికారులు, గిరిజన సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, మహిళలు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సామాన్య భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

## - తహసిల్దార్ జమీర్

**సూర్య సారంగాపూర్**

మహాశివరాత్రి జాతర బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈ నెల 24 నుండి 28 జరిగే జాతర ఉత్సవాలను భక్తులుఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సారంగాపూర్ మండల తహసీల్దార్ జమీర్ అధికారులను ఆదేశించారు. జాతర ఉత్సవాల సందర్భంగా దుబ్బారాజన్న ఆలయ ప్రాంగణంలో మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. తాగునీటి ఎద్దడి లేకుండా పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జగిత్యాల నుండే కాకుండా ఇతర జిల్లాల నుండి భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున ప్రతి పది నిమి



షాలకు ఒకసారి బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. జాతరలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం ద్వారా జాతరను సమన్వయం చేయడంతో పాటు భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడవచ్చునని పలువురు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. జాతర బ్రహ్మోత్సవాల సందర్భంగా సిబ్బందికి పస్టికకరమైన ఆహారం అందించేందుకు ఆలయ అధికారులు కృషి చేయాలని పలువురు సూచించారు. విఐపిల పేరిట వచ్చే వారితో సామాన్య భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సమావేశంలో పాల్గొన్న ప్రతి ఒక్కరు ముక్తకంఠంతో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చౌడారపు గంగాధర్, ఆలయ కార్యనిర్వహణాధికారి వడ్లూరి అనూష, మండల వైద్యాధికారిని డాక్టర్ రాధ, జగిత్యాల రూరల్ సిఐ కృష్ణారెడ్డి, సారంగాపూర్ ఎస్సై దత్తాద్రి, మాజీ ఎంపీపీ కోలాస్ జమున శ్రీనివాస్, మాజీ సర్పంచులు బొడ్డుపల్లి రాజన్న, ఆకుల జమున రెడ్డి, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ వడ్డేపల్లి వెంకటేష్, ట్రాన్స్ కో సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ మహారాజ్ ఒక సంఘ సంస్కర్త

## - ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**

సేవాలాల్ మహారాజ్ ఒక సంఘ సంస్కర్త అని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అన్నారు. మంగళవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో బంజారా భవన్ వద్ద శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286 జయంతి (భోగ్ భండార్) ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దురాచారాలను అపోహలను నమ్ముతూ జీవిస్తున్న బంజారా జాతులను తన ఆలోచనలు ప్రసంగాలతో చైతన్య పరిచిన మహానుబావుడు సేవాలాల్ మహారాజ్ అన్నారు. బంజారాల ఆరాధ్య దైవం ప్రకృతి ప్రేమికుడు ఆధ్యాత్మిక గురువు బంజారాల సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షణకు కృషి చేసిన గొప్ప వ్యక్తి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బంజారాల అభివృద్ధికి, ఆత్మ గౌరవానికి ముఖ్యమంత్రి



సహకారం తో కృషి చేస్తా అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో బంజారాలకు పోస్ట్ మెట్రిక్ హాస్టల్ ఏర్పాటుకు 1 కోటి 10 లక్షల నిధులు కేటాయించగా, స్థలం మంజూరు చేయగా స్థల సమస్య ఉందని,వచ్చే మార్చి లో మరొక స్థలం కేటాయించడం గురించి జిల్లా కలెక్టర్, అధికారులకు విన్నవించడం జరిగింది అని అన్నారు. జిల్లా బంజారా భవన్ నిర్మాణం కోసం 50 లక్షల నిధులు మంజూరు కు ముఖ్యమంత్రి, ప్రిన్సిపాల్ సెక్రటరీ నీ కోరడం జరిగింది అని,ప్రతి ఏడాది సేవాలాల్ జయంతి కి 10 లక్షల నిధులు కేటాయించాలని కోరడం జరిగింది అని అన్నారు.జగిత్యాల నియోజకవర్గం లో ఏకలవ్య పాఠశాల మంజూరు కోసం ఎంపీ తో కలిసి కేంద్ర మంత్రి నీ సైతం కలవడం జరిగింది అని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, మాజీ లైబ్రరీ డైరెక్టర్ చెట్పల్లి సుధాకర్, దశరత్ నాయక్, భూక్యా నరేందర్, అజ్మీరా సంతోష్ నాయక్, అరుణ్, ప్రభాకర్, నందు నాయక్, ధర్మాజీపేట్ చిరంజీవి, రాజు నాయక్, బంజారా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం ఉద్యోగులకు రంజాన్ వెసులుబాటు

**సూర్య జగిత్యాల**

రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం వెసులుబాటు కల్పిస్తూ ఉత్తర్వులు జారీచేసిందని తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి 2వ తేదీ నుంచి మార్చి 31 వరకు వారంతా సాయంత్రం 4 గంటలకే కార్యాలయాల నుంచి వెళ్లి పోవచ్చని ఆ ఉత్తర్వుల్లో పేర్కొందని ముస్లిం ఉద్యోగుల సమాచారం కోసం హరి అశోక్ కుమార్ తెలిపారు.

# ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపిన రాయికల్ సహకార సంఘం నాయకులు

**సూర్య, రాయికల్**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పదవీకాలాన్ని ఆరు నెలలు పొడిగించిన నేపథ్యంలో రాయికల్ సింగిల్ విండో చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, డైరెక్టర్లు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని కలిసి పుష్ప గుచ్చం అందజేసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఎంఎల్ఏ ని కోరినట్లు సింగిల్ విండో చైర్మన్ మల్లారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మోహనరెడ్డి, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# బైండొవర్ నిబంధనలు ఉల్లంఘించిన వ్యక్తికి జరిమానా

**సూర్య జగిత్యాల**



కొడిమ్యాల మండలంలోని గంగారాం తండా గ్రామంలో నాటు సారా అమ్ముతూ పట్టుబడిన భూక్యా రామేశం అను వ్యక్తిపై కేసు నమోదు చేసి కొడిమ్యాల తహసీల్దార్ ముందర ఒక సంవత్సర కాలానికి బైండోవర్ చేశారు. అతను బైండోవర్నీ అతిక్రమిస్తు మరల గుడుబా అమ్మడంతో అతడిని కొడిమ్యాల తహసీల్దార్ ముందర హాజరు పరచడంతో అతనికి రూ.50,000 జరిమానా విధించగా, నిందితుడు మంగళవారం రోజున జరిమానా చెల్లించి, జరిమానా కట్టిన రశీదును జగిత్యాల ఎక్సజ్ సిఐ సర్వేశ్వర్ రావుకు అందించారు.జగిత్యాల స్టేషన్ పరిధిలో ఎవరైనా నాటుసారా తయారు చెయ్యడం,కలిగి ఉండటం, అమ్మడం,రవాణా చెయ్యడం నాటుసారా తయారీకి ఉపయోగించే ముడి సరుకును కలిగి ఉన్నట్లైతే కఠిన చర్యలు తీసుకుంటామని జగిత్యాల అబ్కారీ సీఐ సర్వేశ్వర్ రావు హెచ్చరించారు.

# సహజ ప్రసవాలను పెంచాలి

## - జిల్లా మాతా శిశు సంరక్షణ అధికారి డా. జైపాల్ రెడ్డి

**సూర్య జగిత్యాల**



ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో సహజ ప్రసవాలను పెంచాలని జిల్లా మాతా శిశు సంరక్షణ అధికారి డా జైపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం జగిత్యాల రూరల్ మండలం కల్లెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పలు ఆరోగ్య అంశాలపై వైద్య సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గర్భిణులకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుతున్న సేవలు వివరించి ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే సాదారణ ప్రసవాలు చేపించాలన్నారు. గర్భిణులు, బాలింతలను తరచుగా కలిసి వారికి ఆరోగ్యవంతమైన ఆహారం తీసుకోవాలని అవగాహన కల్పించాలన్నారు. వైద్య సిబ్బంది గ్రామాల్లో ప్రజలకు అందు బాటులో ఉండి వైద్య సేవలు అందించి ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో పిహెచ్సి వైద్యాధికారి డా. సౌజన్య, ఆసుపత్రి సిబ్బంది, ఆయా గ్రామాల ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

# బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజి రెడ్డిని గెలిపించాలని ప్రచారం

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల జిల్లా కేంద్రంలో గీతా విద్యాలయం, రామాలయం గ్రౌండ్ వాకర్స్‌లతో బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులు చిన్న మైలు అంజిరెడ్డి, మల్కా కొమురయ్యలను గెలిపించాలని మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరుతూ గ్రాడ్యుయేట్స్ టీచర్స్‌ను వాకర్స్ అసోసియేన్స్ సభ్యులను కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రబారి అమలాపురం రాజేష్, ఎమ్మెల్సీ ఎన్నికల నియోజకవర్గ కన్వీనర్ నలువాల తిరుపతి, పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్, సిరికొండ రాజన్న, కయితీ శంకర్, రాపర్తి రాజు, రాము బైరి. రాజేందర్ తదితరులు ఉన్నారు.

# జర్నలిస్టులకు ప్రమాద భీమాతో భరోసా

**- కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**- టీఎస్‌జేయు ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఉచిత ప్రమాద బీమా పత్రాలు అందజేత**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

జర్నలిస్టులందరికీ వ్యక్తిగత ప్రమాద భీమా తప్ప నిసరి అని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. టీ.ఎస్.జే.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో పెద్దపల్లి టీఎస్‌జేయు యూనియన్ సభ్యులందరికీ ఐదు లక్షల ఉచిత ప్రమాద బీమా సౌకర్యాన్ని అందజేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో దీనికి సంబంధించిన బీమా పత్రాలను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష చేతుల మీదుగా సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిత్యం విధి నిర్వహణలో భాగంగా ఎంతో మంది జర్నలిస్టులు ప్రమాదాలకు గురై ఇబ్బందులు పడుతుంటారు. ఆ సమయంలో వీరికి ప్రమాద బీమా ఎంతగానో ఉపయోగపడుతుంది అని అన్నారు. టీఎస్‌జెయు



ఆధ్వర్యంలో జర్నలిస్టులందరికీ ప్రమాద బీమా కల్పించడం నిజంగా అభినందించదగ్గ విషయం అని అన్నారు. కార్యక్రమంలో టీఎస్‌జేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, సహాయ కార్యదర్శి రావుల నరేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ అవునూరి సంపత్‌లతో పాటు జిల్లా నూతన కమిటీ బాధ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన టీఎస్‌జేయూ జిల్లా కమిటీని కలెక్టర్‌తో పాటు జిల్లా అధికారులు అభినందించారు.

**- టీఎస్‌జెయూ పెద్దపల్లి జిల్లా నూతన కమిటీ ఎన్నిక**

తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టీఎస్‌జేయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో నూతన కమిటీని రాష్ట్ర జాయింట్ సెక్రటరీలు రావుల నరేష్, ఆవునూరి సంపత్‌లు ప్రకటించారు. అధ్యక్షులుగా బొమ్మగాని శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా కారెంగుల సురేష్, కోశాధికారిగా ఇజ్జగిరి వెంకటేష్, ఉపాధ్యక్షులుగా కొయ్యల రాజమల్లు, పరకాల లక్ష్మీనారాయణ గౌడ్, సహాయ కార్యదర్శులుగా తోట సతీష్, దాసరి వెంకట్, కన్నూరి హరీష్, ఆర్గనైజింగ్ సెక్రెటరీలుగా కండె రవీందర్, కలువల రవికుమార్, ఈసీ మెంబర్లుగా తాంబూరి తిరుమలేష్, కె రాజేందర్, సంకే రాజు, కమిటీ సభ్యులు ఎన్నుకున్నారు.

# నుమాయిష్‌లో సింగరేణి సేవా సమితి స్టాల్‌కు ద్వితీయ బహుమతి

**- సీఎండీ ఎన్. బలరాం అభినందనలు**

**సూర్య, సెంటినరీ కాలనీ**

హైదరాబాద్ నాంపల్లిలో జరిగిన 84వ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శన (నుమాయిష్) లో సింగరేణి సేవా సమితి ఏర్పాటు చేసిన మహిళా శక్తి మార్కెట్...స్వయం ఉపాధి ఉత్పత్తుల స్టాల్‌కు ద్వితీయ బహుమతి లభించింది. నుమాయిష్‌లో మొత్తం 2200కు పైగా స్టాల్స్‌ను ఏర్పాటు చేయగా...ఇందులో ప్రభుత్వ విభాగంలో సింగరేణి సేవా సమితి స్టాల్‌కి బహుమతి లభించింది. సోమవారం సాయంత్రం జరిగిన ముగింపు కార్యక్రమంలో ఎగ్జిబిషన్ సొసైటీ నిర్వాహకులు బహుమతులు ప్రదానం చేశారు. స్టాల్ డెకరేషన్, వస్తు విక్రయాలు జరుగుతున్న తీరు, సందర్శకుల అభిప్రాయాలు తదితర అంశాలను పరిశీలించిన న్యాయ నిర్ణేతలు ఉత్తమ స్టాల్స్‌ను ఎంపిక చేసనట్లు సొసైటీ నిర్వాహకులు వెల్లడించారు. నుమాయిష్ లో ప్రదానం చేసిన బహుమతిని ఈడీ (మార్కెటింగ్), జిఎం(కో- ఆర్డినేషన్),



సింగరేణి సేవా సమితి ఉపాధ్యక్షులు ఎస్.డి.ఎం.సుభాని, పీఆర్ఓ, సేవా సమితి కోఆర్డినేటింగ్ ఆఫీసర్ శ్రీకాంత్, సీఎండీ నేనావత్ బలరాం నాయక్‌కు అందజేశారు. ఈ సందర్భంగా సీఎండీ నేనావత్ బలరాం నాయక్ మాట్లాడుతూ సింగరేణి స్టాల్‌కి బహుమతి ద్వారా గుర్తింపు రావడం అభినందనీయమన్నారు. సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల్లోనూ మహిళల స్వయం ఉపాధి కోసం సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత శిక్షణలు అందజేస్తున్నామన్నారు. అలాగే స్వయంగా యూనిట్లు ఏర్పాటు చేసుకున్న మహిళల వస్తువులను విక్రయించేందుకు వీలుగా హైదరాబాద్ నుమాయిష్‌లో ప్రతి యేటా స్టాల్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇదే కాకుండా ఉప్పల్ శిల్పరామంలోను సేవా సమితి స్టాల్ ద్వారా సేవా ఉత్పత్తులను విక్రయించేందుకు అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో నిరుద్యోగ యువతీ- యువకులకు కూడా సంస్థ తరఫున వృత్తి శిక్షణలు కొనసాగిస్తామని పేర్కొన్నారు. 45 రోజుల పాటు సాగిన నుమాయిష్‌లో సింగరేణి సంస్థలోని 10 ఏరియాలకు చెందిన మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. దాదాపు 6 లక్షలకు పైగా విలువ చేసే క్లాత్ బ్యాగులు, జ్యూట్ బ్యాగ్లు, మగ్గంపై తయారు చేసిన ఉత్పత్తులను విక్రయించారు. తమకు గత 20 ఏళ్లుగా నుమాయిష్ లో స్టాల్స్, హైదరాబాద్‌లో వసతి ఏర్పాటు చేస్తున్న సింగరేణి యాజమాన్యానికి సేవా సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ జెండా ఎగరాలి

**- పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపే లక్ష్యం**

**- నాయకులు, కార్యకర్తలతో సమావేశం**

**- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణా రావు**

**సూర్య ఎలిగేడు**



ఎలిగేడు మండలం శివపల్లి గ్రామం ఎమ్మెల్యే నివాసంలో మంగళవారం నిర్వహించిన ఉమ్మడి మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్,కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి "అల్ఫోర్స్" డా. వూట్కూరి నరేందర్ రెడ్డి గెలుపు కోసం ఎలిగేడు, జూలపల్లి మండలాల్లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, పట్టభద్రులతో సమీక్షా సమావేశం నిర్వహించి దిశ నిర్దేశం చేశారు. ప్రతి ఒక్క పట్టభద్రుని ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలను వివరించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేసే విధంగా ప్రచారం నిర్వహిం చాలని సూచించారు. సంవత్సరం కాలంలోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యువతకు అందించిన ఉద్యోగాలు రానున్న రోజుల్లో చేపట్టబోయే కార్య క్రమాలను క్లుప్తంగా వివరించి కాంగ్రెస్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎలిగేడు, జూలపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,పట్టభద్రులు పాల్గొన్నారు.

## సీ-2లో ప్రమాదకరంగా మారిన భారీ వృక్షం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీలోని సీ-2 క్వార్టర్లలో యూనియన్ బ్యాంక్ పక్కన ఉన్న భారీ వృక్షం ప్రమాదకరంగా మారింది. అది కాస్త ఎప్పుడు కూలిపోతుందో అని తెలియని పరిస్థితిలో ఉంది. సింగరేణి ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకర్ రావు స్పందించి, ఈ భారీ వృక్షం తొలగించేలా చర్యలు చేపట్టాలని స్థానిక ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

**పీ.వీ.రావు,**
**సెంటినరీ కాలనీ**

## రామగిరి ఉపాధి ఈసీగా మౌనిక

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం ఉపాధి పథకం ఈసీగా వి.మౌనిక నియమితులయ్యారు. ఈమె నాగర్ కర్నూల్ నుండి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న రాసపల్లి లక్ష్మణ్ ముత్తారం మండలంకు బదిలీపై వెళ్లారు.

## మండల పరిషత్ కార్యాలయంలో దరఖాస్తుల స్వీకరణ

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల పరిషత్ కార్యాలయంలో సామాజిక, ఆర్థిక, కుల గణన సర్వేలో నమోదు చేసుకోని వారికి మరొక అవకాశం కల్పిస్తూ ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ జరుగుతుందని కాల్వ శ్రీరాంపూర్ ఎంపీడీవో అల్లం పూర్ణచందర్ రావు తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో దరఖాస్తుల స్వీకరణ కోసం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఈనెల 28 వరకు నమోదు చేసుకోవాలని సూచించారు. దీనిపై టోల్ ఫ్రీ నెంబర్ 040-21111111కి కాల్ చేసి నమోదు చేసుకోవాలని ఎంపీడీవో తెలిపారు.

## జీఎంగా పదోన్నతి... ఘనంగా సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



అడ్రియాల గని ప్రాజెక్ట్ ఆఫీసర్ కొలిపాక నాగేశ్వర రావుకు ఏపీఏ జీఎంగా పదోన్నతి లభించింది. ఈ మేరకు నూతనంగా జీఎంగా ఎంపికైన నాగేశ్వరరావును గని డివై.జీఎం కొడెం జనార్దన్, ప్రాజెక్ట్ ఇంజనీర్ టి రఘురాంలు పుష్పగుచ్ఛం ఇచ్చి, స్వాగతం పలికి, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మైన్ ఆఫీసర్ లు పాల్గొన్నారు. క్లరికల్ స్టాఫ్ తరపున శాలువతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సేఫ్టీ ఆఫీసర్ రమేష్, వెంటిలేషన్ ఆఫీసర్ కట్కమ్ కమలాకర్, సంక్షేమ అధికారి లట్టి. రవిచంద్ర, ఏఐటీయూసీ ఫిట్ సెక్రటరీ ఇప్ప గంగాధర్,ఐఎన్టీయూసీ ఫిట్ సెక్రటరీ కొమురయ్య, ఆఫీస్ సూపర్డెంట్ శ్యామ్, ఇతర క్లరికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళల రక్షణకు షీటీంలు

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మహిళల రక్షణ కోసం షీ టీంలు ఏర్పాటు చేసినట్లు షీ టీమ్ ఇంచార్జ్ ఎస్.ఐ లావణ్య తెలిపారు. పెద్దపల్లి మండలం రాఘవపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు షీ టీంలపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. అందులో భాగంగా షీ టీం మెంబర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత, ఆన్లైన్ మోసాలు, ఆంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్, ప్రధాన చౌరస్తాలలో, జన సమీకరణ ప్రాంతాల్లో, కాలేజీల వద్ద షీ టీం నిరంతరం నిఘా ఉంచుతుందని పేర్కొన్నారు. ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు, విద్యార్థినిలు 6303923700 నంబర్‌కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ సభ్యులు మౌనిక, సురేష్, హెడ్ మాస్టర్ హనుమంత్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సింగరేణి రెస్క్యూలో జింక్ గనుల మహిళా అధికారులకు శిక్షణ

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి ఆర్జీ-2 పరిధి 8వ కాలనీలోని రెస్క్యూ స్టేషన్‌లో హిందూస్థన్ జింక్ గనుల మహిళా అధికారుల శిక్షణ మంగళవారం ప్రారంభమైయ్యింది. దేశవ్యాప్తంగా బొగ్గు గనులలో ముఖ్యంగా భూగర్భ గనుల్లో మహిళల భాగస్వామ్యం పెరిగింది. మొట్టమొదటిసారిగా మహిళలకు శిక్షణ నివ్వడం సింగరేణి చరిత్రలో ఒక మైలురాయిగా నిలుస్తుంది. సింగరేణి వద్ద ఉన్న అధునాతన రెస్క్యూ ఉపకరణాలు, నైపుణ్య మూలంగా, మైనింగ్ సంస్థలు(యూసీఎల్, హెచ్.జిఎమ్.ఎల్, హెచ్.జెడ్.ఎల్) ఆయా సంస్థలు ఇక్కడ శిక్షణను ఇప్పించడానికి ఎంతో ఆసక్తి చూపిస్తున్నారు. 15 రోజుల పాటు ఇక్కడ హిందుస్థాన్ జింక్ గనుల మహిళా అధికారులు రెస్క్యూలో తర్ఫీదు పొందుతారని జీఎం కాంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

# బాలికలు లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

బాలికలకు చదువుతోనే సమాజంలో తగిన గుర్తింపు లభిస్తుందని, లక్ష్యాన్ని నిర్దేశించుకుని చదివినప్పుడే ఆశించిన ఫలితాలు వస్తాయని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు.కాశ్మీర్ గడ్డలోని ప్రభుత్వ ఎస్సీ కాలేజ్ గర్ల్స్ హాస్టల్ ను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మంగళవారం రాత్రి సందర్శించారు.హాస్టల్‌లోని మెస్, బాలికల వసతి గదులను, ఆర్వో వాటర్ ప్లాంటు పరిశీలించారు. హాస్టల్‌లో కామన్ మెనూ ప్రకారం పోషకాహారం ఇస్తున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్, మెస్, స్టడీ, ఫుడ్ కమిటీ లపై వాకబు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం తరపున విద్యార్థులకు అన్ని హాస్టళ్లలో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని, కామన్ డైట్ మెనూ ద్వారా సమతుల పోషకాహారం అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు ఈ సౌకర్యాలన్నీ సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఏ సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు.ఈ సందర్భంగా విద్యార్థుల భవిష్యత్తుకు అవసరమయ్యే కెరియర్ ఆప్షన్ చాట్‌ను విద్యార్థులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. కెరియర్ చాట్ ద్వారా విద్యార్థులకు ఉన్న ఉపాధి అవకాశాల గురించి వివరించారు.ఈ సందర్శనలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీఓ మహేశ్వర్, ఎస్సీ వెల్ఫేర్ ఈడి నాగార్జున, జిల్లా బిసి సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, హాస్టల్ ప్రత్యేక అధికారి రాంబాబు, వార్డెన్ విజయలక్ష్మి పాల్గొన్నారు.





# ఎమ్మెల్సీగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థినే గెలిపించండి

## - నిరుద్యోగులు, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కాంగ్రెస్ పార్టీతోనే
## - ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**సూర్య ధర్మపురి**

ఎమ్మెల్సీగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డినే గెలిపించాలని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా మంగళవారం లక్ష్మణ్ కుమార్ ధర్మపురి మండలంలోని దొంతపూర్ జైన, అరపెల్లి గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మండల నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టభద్రులను కలిసి కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డికి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో అప్పటి పాలకులు నిరుద్యోగుల గురించి కనీసం పట్టించుకోలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సుమారు 50 వేలకు పైగా ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. పట్టభద్రులైన యువకులు ఒక్కసారి ఆలోచించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగనబట్ల దినేష్, నాయకులు కుంట సుధాకర్, చిలిముల లక్ష్మణ్, చీపిరిశెట్టి రాజేష్, చిలువేరు సత్యనారాయణ, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# వికసిత భారత్ లక్ష్యాలను చేరుకోవడంలో మైనింగ్ రంగానికి కీలక పాత్ర

## - క్రిటికల్ మినరల్స్ మైనింగ్‌లో అవకాశాలపై సింగరేణి అధ్యయనం
## - ఎంఈఏఐ జాతీయ సదస్సులో సింగరేణి సీఎండీ ఎన్. బలరాం

**సూర్య, సెంటినరీ కాలనీ**

మన దేశాన్ని 2047 నాటికి అగ్రదేశంగా తీర్చిదిద్దేందుకు రూపొందించుకున్న వికసిత్ లక్ష్యాలను చేరుకోవడంలో మైనింగ్ రంగం పాత్ర అత్యంత కీలకమని... ముఖ్యంగా క్రిటికల్ మినరల్స్ రంగంలో గణనీయమైన పురోగతి సాధించాల్సిన అవసరం ఉందని సింగరేణి సీఎండీ నేనావత్ బలరాం అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు, ఉప ముఖ్యమంత్రి వర్యులు ప్రోత్సాహంతో క్రిటికల్ మినరల్స్ అన్వేషణలో ఉన్న అవకాశాలపై సింగరేణి ఆధ్వర్యంలో అధ్యయనానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అలాగే కేంద్ర ప్రభుత్వం కూడా మైనింగ్ రంగంలో సంస్కరణలు తీసుకురావడం, బడ్జెట్ లో ప్రత్యేక నిధులను కేటాయించడం ద్వారా ఈ రంగంపై దృష్టిసారిస్తోందన్నారు. ఇప్పటి వరకు ప్రభుత్వ రంగ సంస్థల ఆధ్వర్యంలో బొగ్గు, ఇనుము తదితర ఖనిజాన్వేషణ పెద్ద ఎత్తున సాగుతోందని, రానున్న రోజుల్లో క్రిటికల్ మినరల్స్ కు ప్రాధాన్యత ఇవ్వవలసిన అవసరం ఉందన్నారు. మైనింగ్ ఇంజినీర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ చాప్టర్ ఆధ్వర్యంలో "ఖనిజ అన్వేషణ: ఆత్మనిర్భర్ వికసిత భారత్ – 2047 వైపు ముందడుగు" అన్న అంశంపై హైదరాబాద్ లో రెండు రోజుల పాటు నిర్వహించిన జాతీయ స్థాయి సదస్సు ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడారు. లిథియం, కోబాల్ట్, నికెల్ తదితర అరుదైన ఖనిజాల అన్వేషణ చేపట్టడం ద్వారా భవిష్యత్తు టెక్నాలజీ అభివృద్ధికి దోహదపడిన వాళ్లం అవుతామన్నారు. ముఖ్యంగా మన దేశాన్ని 2070 నాటికి నెట్ జీరోగా మార్చాలన్న లక్ష్యాన్ని చేరుకోవడానికి ఈ అరుదైన ఖనిజాల అన్వేషణ ప్రస్తుతం అత్యవసరమన్నారు. వీటి కోసం పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తూ అనుమతుల జారీని వేగవంతం చేయడం ద్వారా ముందడుగు వేయొచ్చన్నారు. అదే సమయంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఆటోమేషన్ లాంటి అత్యాధునిక సాంకేతికతలను మైనింగ్లో విస్తృతంగా ఉపయోగించుకోవాలన్నారు. అక్రమ మైనింగ్ను నిరోధించడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి దోహదపడవచ్చన్నారు.ఈ సదస్సులో ఎన్ఎండీసీ డైరెక్టర్(కమర్షియల్) వి.సురేష్, డైరెక్టర్ (టెక్నికల్), ఎంఈఏఐ హైదరాబాద్ చాప్టర్ చైర్మన్ వినయ్ కుమార్, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి.విశ్వనాథ్, సలహాదారు ఎ.కె.శుక్లా, విశ్రాంత డైరెక్టర్ సత్పతి, ఎన్ఎల్సీ విశ్రాంత సీఎండీ సురేంద్ర మోహన్ మాట్లాడారు. సింగరేణి జీఎం(కో ఆర్డినేషన్) ఎస్ డి.ఎం.సుభానీ, ఎంఈఏఐ సభ్యులు, మైనింగ్ రంగ నిపుణులు పాల్గొన్నారు.




# ఉద్యోగులకు నష్టం కలిగించే చట్టాన్ని కేంద్రం రద్దు చేయాలి

**సూర్య, హుజురాబాద్**

కేంద్ర ప్రభుత్వం ఇటీవల రూపొందించిన పోస్ట్ ఆఫీస్ – 2023 చట్టం వల్ల ఉద్యోగులకు నష్టమని, దానిని రద్దు చేయాలని పోస్టల్ ఉద్యోగుల సంఘం ఆరోపించింది. సోమవారం హుజురాబాద్ ప్రధాన తపాలా కార్యాలయం ఎదుట పిజెసిఏ పిలుపు మేరకు పోస్టల్ ఉద్యోగుల సంఘం దశల వారి పోరాట కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ కార్యక్రమంలో భాగంగా నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగుల ప్రయోజనాలను నష్టం చేసే చట్టాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వం దిగివచ్చే వరకు తమ ఆందోళన దశలవారీగా చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ ఉద్యోగుల సంఘం నాయకులు పాల్గొన్నారు.




# ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## - ఆర్జీ-2 అధికార ప్రతినిధి అనిల్ కుమార్

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ–2 డివిజన్‌లో మాతా రీసెర్చ్ ఇన్స్ ట్యూట్ ఆఫ్ ఆయుర్వేద సౌజన్యంలో నిర్వహించే ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్జీ–2 అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 20వ తేదీన 8 ఇంక్లైన్ కాలనీలోని సిఇఆర్ క్లబ్ నందు ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు.సిఇఆర్ క్లబ్ నందు ఆయుర్వేద నిపుణులు డాక్టర్ విశ్వనాథ మహర్షిచే ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కావున ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు మరియు పరిసర గ్రామాల ప్రజలు ఆయుర్వేద వైద్య శిభిరంను వినియోగించుకోవాలని తెలిపారు.

# కేసిఆర్ ను కలిసిన బిఆర్ఎస్ నాయకుడు

**సూర్య కరీంనగర్ టౌన్**



తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్య మంత్రి తెలంగాణ రాష్ట్ర ఉద్యమ రథసారథి భారత రాష్ట్ర సమితి జాతీయ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావునీ ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రంలో వారి స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందించి 71 వ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియ జేసిన భారత రాష్ట్ర సమితి పార్టీ రాష్ట్ర సీనియర్ యువజన విభాగం ప్రతినిధులు వొడ్నాల రాజు, బలగం బ్రదర్స్ గ్రూప్స్ సభ్యులు నారదాసు వసంతరావు, మహ్మద్ అఫ్రోజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనం చేసిన వ్యక్తి అరెస్ట్

**సూర్య ఇబ్రహీంపట్నం**



మేడిపల్లి గ్రామ శివారులోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో దొంగతనానికి పాల్పడిన కరీంనగర్ జిల్లా రేకుర్తి గ్రామంకు చెందిన తూర్పాటి కనకయ్యను అరెస్ట్ చేసినట్లు ఇబ్రహీంపట్నం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ అనిల్ తెలిపారు. ఇబ్రహీంపట్నం క్రాస్ రోడ్డు వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో అక్కడ అనుమానాస్పదంగా తిరుగుతున్న అతనిని అదుపులోకి తీసుకొని విచారించగా అతడు మేడిపల్లి గ్రామ శివారులోనే గల గుడిలో రెండు నెలల క్రితం దొంగతనం చేసినట్టు ఒప్పుకున్నాడు. ఇతడు గతంలో వివిధ పోలీస్ స్టేషన్లో పరిధిలో గుడిలలో దొంగతనానికి పాల్పడి జైలుకు వెళ్లి వచ్చి ఉన్నాడు. అయితే అతడిని ఇబ్రహీంపట్నం క్రాస్ రోడ్ వద్ద అరెస్టు చేసి విచారణ అనంతరం అతడిని రిమాండ్కు తరలించడం జరిగిందని ఇబ్రహీంపట్నం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ అనిల్ తెలిపినారు.

# హరికృష్ణ కి మద్దతుగా ప్రచారం

**సూర్య, హుజురాబాద్**



కరీంనగర్ – నిజామా బాద్ – ఆదిలాబాద్ – మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీగా బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ కోసం పలువురు హుజురాబాద్‌లో మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యా వ్యాపారాన్ని చేస్తున్న కొందరికి గుణపాఠం చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గొడిశాల రమేష్, ఎర్ర శ్రీధర్, గదేపాక కుమార్ రాజా, మిడిదొడ్డి విజయ్, అంతడుపుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణాను నిరోధించేందుకు చెక్‌పోస్టు ఏర్పాటు

**సూర్య ఇబ్రహీంపట్నం**



తెలంగాణ రాష్ట్రంలో అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలో జగిత్యాల జిల్లా ఇబ్రహీం పట్నం మండలంలోని గండి హనుమాన్ వద్ద పోలీసు, రెవెన్యూ శాఖలు చెక్‌పోస్టును ఏర్పాటు చేశాయి. ఈ చెక్‌పోస్టు ద్వారా ఇసుక అక్రమ రవాణాను నిరోధించేందుకు 24 గంటల పాటు కఠినంగా పర్యవేక్షణ జరుగుతోంది మరియు అక్రమ రవాణా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఇబ్రహీంపట్నం ఎస్సై అనిల్ తెలిపారు.

### ప్రపంచ స్థాయిలో

# ఉత్తమ పీ.యు మేనేజర్‌గా అవార్డు అందుకున్న వర్ణ సింధు రెడ్డి

- ప్రపంచంలోని 16 దేశాల నుండి 26 సంస్థల పనితీరు పరిశీలన
- నవ క్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ పనితీరుపై హర్షం
- మేనేజర్ వర్ణ సింధు రెడ్డికి ఘన సన్మానం

**సూర్య సైదాపూర్**

ఉత్తమ ప్రత్తి యాజమాన్య పథకం(బి.సి.ఐ) అంతర్జాతీయ కాన్ఫరెన్స్ మలేషియా దేశంలో ఫిబ్రవరి 12నుండి 15వరకు జరిగిన ప్రపంచంలోని 16దేశాల నుండి 26సంస్థలకు చెందిన వివిధ ప్రతినిధుల సదస్సులో పాల్గొన్నట్లు నవ క్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ మేనేజర్ వర్ణ సింధూ రెడ్డి తెలిపారు.ప్రతి సంవత్సరం ప్రపంచ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మేనేజర్ ను ఎంపిక చేయడంలో భాగంగా ఈ సంవత్సరం 16దేశాలలోన 26సంస్థల పనితీరును పరిశీలించి అత్యంత ప్రతిభ కనబరిచిన మన దేశానికి చెందిన నవ క్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థలో పనిచేస్తున్న హుజురాబాద్ కు చెందిన వర్ణ



సింధూ రెడ్డి అను తనను ఉత్తమ పి.యు మేనేజర్ గా ఎంపిక చేసి అవార్డు ఇవ్వడం జరిగిందని తెలిపారు.అలాగే ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రాజెక్టుగా నవక్రాంతి రైతు ఉత్పత్తి ధారుల సంస్థ ను ఎంపిక చేయడం జరిగిందన్నారు.ఈ అవార్డులను నవ క్రాంతి రైతు ఉత్పత్తి దారుల సంస్థ తరపున ప్రాజెక్టు కోఆర్డినేటర్ బోట్ల సతీష్ కుమార్ మలేషియా దేశంలో స్వీకరించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన వర్ణ సింధూ రెడ్డిని, ఉత్తమ ప్రాజెక్టు గా నిలబెట్టిన బొట్ల సతీష్ కుమార్‌ని,సిబ్బందిని వివిధ దేశాల ప్రతినిధులు నవ క్రాంతి రైతు ఉత్పత్తి ధారుల సంస్థలో పని చేస్తున్న సిబ్బంది,సభ్యులు,రైతులు వారికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.ఈ సందర్భంగా హుజురాబాద్ లో వారికి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో డబ్ల్యూ.డబ్ల్యూ.ఎఫ్– ఇండియా అసోసియేట్ డైరెక్టర్ పుల్లూరి వంశీకృష్ణ,ప్రాజెక్టు కోఆర్డినేటర్ బొట్ల సతీష్ కుమార్,పి–యు మేనేజర్ మహేందర్, భారతదేశం,వివిధ దేశాలకు చెందిన 80మంది ప్రతినిధులు పాల్గొన్నట్లు వివరించారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలలో బీజేపీ అభ్యర్థినే గెలిపించండి

**- మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి**

**సూర్య, ఇల్లందకుంట**

పట్టభద్రుల ఎమ్మెల్సీ కరీంనగర్, నిజామాబాద్, మెదక్, అదిలాబాద్ ఉమ్మడి జిల్లాల బీజేపీ అభ్యర్థి డాక్టర్ చిన్నమలై అంజిరెడ్డికి మద్దతుగా మంగళవారం ఇల్లందకుంట మండల కేంద్రంలో సిరిసేడు, కనగర్తి, టేకుర్తి, మల్యాల గ్రామాలలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్సి నియోజకవర్గ కన్వీనర్ రాంగోపాల్ రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి సంపత్ రావులు ముఖ్య అతిథిగా హాజరై ప్రతి ఇంటికి వెళ్లి గ్రాడ్యుయేట్స్‌ని కలిసి మాట్లాడుతూ ఎమ్మెల్సీ కౌన్సిల్ లోకి నిరుద్యోగుల తరపున ప్రశ్నించే గొంతుగా డాక్టర్ చిన్నమలై అంజి రెడ్డిని పంపించండని, అలాగే ప్రభుత్వ ఉద్యోగుల అనేక సమస్యలపై నిరంతరం





పోరాడే వ్యక్తి డాక్టర్ చిన్నమాలై అంజి రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించగలరని ఓటర్లను అభ్యర్థించారు. దేశం కోసం సుపరి పాలన కోసం నరేంద్ర మోడీ నిరంతరం కష్టపడుతూఉన్నారని,ఈ రాష్ట్రంలో నియంత పాలన కొనసాగుతుందని, ఏ ఒక్క సంక్షేమ పథకం కూడా కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన విధంగా అమలు చేయడం లేదని, కాంగ్రెస్ పార్టీని ప్రజలు విశ్వసించే పరిస్థితుల్లో లేరని, ప్రజల మనసు నుండి విశ్వాసం కోల్పోయిందని రకరకాలుగా పథకాలను ప్రకటనలు చేస్తూ తికమకలకు గురి చేస్తున్నారని, రేవంత్ రెడ్డి పరిపాలన పూర్తిగా విఫలమైందని అన్నారు. తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వమని, అదేవిధంగా మొదటి ప్రాధాన్యత ఓటు బిజెపి బలపరిచిన అభ్యర్థి అయిన అంజిరెడ్డికి వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి,348 బూతు ఇంచార్జి అబ్బిడి తిరుపతి రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ గుత్తికొండ రాంబాబు, ప్రబారీలు తడిగొప్పుల రమేష్, కొక్కుల దేవేందర్, చదువు సాయిరెడ్డి, రావుల అశోక్, కనుమల్ల రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎన్నికల్లో సత్తా చాటాలి

**- వి. ప్రణవ్ బాబు**

**సూర్య, వీణవంక**

పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపించి తమ సత్తా చాటాలని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ కార్యకర్తలకు దిశా, నిర్దేశం చేశారు. మంగళవారం వీణవంక మండల కేంద్రంలో శ్రీ లక్ష్మీ గణపతి గార్డెన్స్ లో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు నిర్వహించారు. పట్టభద్రులు ఎన్నికల్లో ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి గెలుపు కోసం కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేసి విజయం సాధించాలని కార్యకర్తలకు తెలిపారు. అనంతరం మండల నాయకులు మాట్లాడుతూ... వీణవంక మండలంలో 2200 ఓట్లలో అత్యధికంగా ఓట్లు



సాధించి నరేందర్ రెడ్డి గెలుపుకు కృషి చేస్తామని, విద్యారంగంలో అనుభవం కలిగిన నాయకున్ని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎంపిక చేసి పట్టభద్రుల కష్టసుఖాల్లో పాలుపంచుకున్న ఏకైక వ్యక్తి నరేందర్ రెడ్డి అని, వారి గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసి మండలంలో అధిక మెజార్టీ ఇస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, గంగాడి తిరుపతి రెడ్డి, ఎండి. సాహెబ్ హుస్సేన్, టీపీసీసీ సభ్యులు కర్ర భగవాన్ రెడ్డి, సీనియర్ నాయకులు గంగాడి రాజిరెడ్డి, నల్ల కొండల్ రెడ్డి, కొమ్మిడి రాకేష్ రెడ్డి, యూత్ అధ్యక్షులు శీలం సురేందర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు కామిడి శ్రీపతి రెడ్డి, నల్లగొని సతీష్, మాదాసు సునీల్, ఎండి. రషీద్, నాయకులు చిన్నాల ఐలయ్య, గెల్లు శ్రీనివాస్ యాదవ్, మహిపాల్ రెడ్డి, తిరుపతి రెడ్డి, చదువు జైపాల్ రెడ్డి, జున్నుతుల మధుకర్ రెడ్డి, ఈదునూరి పైడి కుమార్, మసాడి చొక్కా రావు, పత్తి సమ్మిరెడ్డి, శ్రీపాల్ రెడ్డి, సంపత్, గుంటి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## సమతుల ఆహారంపై అంగన్వాడి టిచర్‌లకు అవగాహన

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**

ఆరోగ్యకరమైన జీవితానికి అవసరమయ్యే సమతుల ఆహారంపై అంగన్వాడీ టీచర్‌లకు మంగళవారం ఎల్ఎండి లోని దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రంలో అవగాహన కార్యక్రమం



నిర్వహించారు. ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ ఆశీర్వాద్ స్మార్ట్ ఇండియా ప్రాజెక్టులో భాగంగా కరీంనగర్ జిల్లా లోని ఐసిడిఎస్ సిడిపిఓ, సూపర్వైజర్, అన్ని సెక్టర్ లోని అంగన్వాడి టీచర్లకు సమతుల ఆహారం ఆవశ్యకత అయోడిన్ లోపం గురించి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి సబిత హాజరై మాట్లాడుతూ అయోడిన్ లోపం ఉంటే శారీరక ఎదుగుదల లోపిస్తుంది, గర్భిణీలు బాలింతలు అయోడిన్ ఉండే పౌష్టికా ఆహారం ప్రతిరోజు తీసుకునేలా చూడాలని అన్నారు. ఈ శిక్షణ కార్యక్ర మంలో నేర్చుకున్న అంశాలను వారి వారి అంగన్వాడీ పరిధిలోని మహిళ లకు అవగాహన కల్పించాలని తెలియజేశారు. అనంతరం డాక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ అయోడిన్ లక్షణాలు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివ రించారు. ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ కరీంనగర్ జిల్లా కోఆర్డినే టర్ మిట్టపల్లి లిటిల్ అయోడిన్ యొక్క ఉపయోగాలు వాటి వలన కలిగే రుగ్మతల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో పోషన్ అభియాన్ సిబ్బంది నాగరాజు ప్రమీల అలాగే ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ సిబ్బంది ఎల్లాదాస్, నవీన్ కుమార్, అర్చన, స్వాతి, మౌనిక పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతీ శిశు మందిర్ హై స్కూల్ సందర్శన

**సూర్య కరీంనగర్ టౌన్**

కరీంనగర్‌లోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ హై స్కూల్‌ను ఏంఎల్సి గ్రాడ్యుయేట్ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి చిన్నమిలె అంజిరెడ్డి



సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల చాలా బాగుందని ఇక్కడికి రావడం సంతోషంగా ఉందని అన్నారు.ఏంఎల్సి అభ్యర్థిగా గెలిచినట్లయితే 10 లక్షల ఇన్సూరెన్స్, 10 లక్షల హెల్త్ కార్డ్ ఇప్పించడానికి ప్రయత్నిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షుడు బల్మూరి కరుణాకర్ రావు, కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి, సమితి అధ్యక్షుడు డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, సమితి కార్యదర్శి ఎలగందుల సత్యనారాయణ, విభాగ్ కార్యదర్శి మేచినేని దేవేందర్ రావు, సహ కార్యదర్శి కొండ గంగాధర్, డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, పులాల శ్యామ్, రాపర్తి శ్రీనివాస్, తాటి రాజేశ్వరరావు,లావణ్య తదితరులు పాల్గొన్నారని పాఠశాల ప్రధానాచార్యులు సముద్రాల రాజమౌళి తెలిపారు.

## డాక్టర్ ప్రసన్న హరికృష్ణ గౌడ్‌కు గీత కార్మిక సంఘం రాష్ట్ర శాఖ సంపూర్ణ మద్దతు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

బలహీన వర్గాలకు చెందిన డాక్టర్ ప్రసన్న హరికృష్ణ పేద నిరుద్యోగులకు ఉచిత విద్యనందించడంతో పాటు, ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగుల సమస్యలపై పూర్తి అవగాహన కలిగి వారి



సమస్యల పరిష్కారానికి కృషి చేయగల సమేడుదైనందుకు సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం పూర్తి సంపూర్ణ మద్దతు ప్రకటించింది. కరీంనగర్, నిజామబాద్, ఆదిలాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎం.ఎల్.సి. అభ్యర్థిగా పోటీ చేస్తున్న ప్రసన్న హరికృష్ణకు మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని కోరారు.

## నూతనంగా నిర్మిస్తున్న దేవాలయానికి విరాళం

**సూర్య గంగాధర**

గంగాధర మండలంలోని నాగిరెడ్డిపూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామ చంద్రస్వామి, శ్రీ నాగ లింగేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి చొప్పదండి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు



వొడ్నాల యగ్నేష్ విరాళం అందించారు. రూపాయలు 25వేల నగదు, రెండు ఆలయాలకు గానూ గర్భగుడులకు ప్రధాన ద్వారాలను విరాళంగా ఇచ్చినట్లు తెలిపారు. దేవాలయాల నిర్మాణాలకు విరాళాలు అందించడానికి దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

## చొప్పదండిలో కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ మార్క్‌ఫెడ్ వారి సౌజ



న్యంతో వ్యవసాయ మార్కెట్ లో కందుల కొనుగోలు కేంద్రం మంగళవారం ప్రారంబించారు.ఈ సందర్భంగా మార్కెట్ కార్యదర్శి రాజేశ్వరి, సొసైటీ కార్యద్శి కళ్లెం తిరుపతి రెడ్డి మాట్లాడుతూ నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా కందులను శుభ్రం చేసి మార్కెట్ యార్డుకు తీసుకువచ్చి ప్రభుత్వం కల్పించే మద్దతు ధర రూ.7550/– పొందాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి శ్రవణ్ కుమార్, మార్కుఫెడ్ సిబ్బంది సాయిరాం, మార్కెట్ సిబ్బంది తిరుపతి, గంగబాబు, రంగస్వామి, సొసైటీ సిబ్బంది శంబయ్య రమణారెడ్డి రైతులు పాల్గొన్నారు.

## బిసి ఆజాది ఫెడరేషన్ జిల్లా కన్వీనర్‌గా చిట్కూరు శ్రీనివాస్ నియామకం

**సూర్య కొత్తపల్లి**

బీసీ ఆజాది ఫెడరేషన్ జిల్లా కన్వీనర్‌గా చిట్కూరు శ్రీనివాస్‌ను నియమిస్తూ ఫెడరేషన్ వ్యవస్థాపక



అధ్యక్షులు జక్కని సంజయ్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ మాట్లాడుతూ బీసీ అజాది ఫెడరేషన్ ఆధ్వర్యంలో భవిష్యత్తులో చేయబోయే కార్యక్రమాలు పాల్గొని విజయవంతం చేయాలని బీసీల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిరంతరం పని చేయాలని కోరారు.తన నియామకానికి కృషి చేసిన రాష్ట్ర జాతీయ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# పదవ తరగతిలో 100 శాతం ఉత్తీర్ణతకు కృషి చేయాలి

**- విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలి - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రానున్న పదవ తరగతి పరీక్షల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించి విద్యార్థులు నూరు శాతం ఫలితాలు సాధించేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. పదవ తరగతి పరీక్షలకు సన్నద్ధతపై మంగళవారం మండల విద్యాధికారులతో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత సంవత్సరం పదవ తరగతి డ్రాప్ అవుట్ అయిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. వారికి అవసరమైన స్టడీ మెటీరియల్ అందించాలని అన్నారు. పదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేకంగా మాట్లాడి పరీక్షలు పూర్తయ్యే వరకు క్రమం తప్పకుండా పాఠశాలకు పంపవలసిందిగా



కోరాలని అన్నారు. నాలుగు మోడల్ ప్రశ్నపత్రాలను ప్రత్యేకంగా తయారుచేసి విద్యార్థులతో ప్రాక్టీస్ చేయించాలని ఎంఈఓ లకు సూచించారు. పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో ఇందుకు అవసరమైన సౌకర్యాలను కల్పించాలని ఎంఈఓలను ఆదేశించారు. ఫ్యాన్లు, లైట్లు, తాగునీరు వంటి వసతులు ఏర్పాటు చేయాలన్నారు. సాయంత్రం విద్యార్థులు అలసిపోకుండా స్నాక్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మండల విద్యాధికారులు ప్రభుత్వ హాస్టళ్ళను సందర్శించి విద్యార్థుల చదువును పర్యవేక్షించాలని అన్నారు. హాస్టల్ లోని విద్యార్థులకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించాలని తెలిపారు. కామన్ డైట్ మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారో లేదో తనిఖీ చేయాలని ఆదేశించారు. పాఠశాలలు, హాస్టళ్ళను శుభ్రంగా ఉంచాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి, జిల్లా విద్యాధికారి జనార్ధన్ రావు, జిల్లా బాలికల అభివృద్ధి అధికారి కృపారాణి, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, మండల విద్యాధికారులు పాల్గొన్నారు.

# బ్లీచింగ్ నీళ్లతో మధ్యాహ్న భోజనం

**- విద్యార్థులకు తప్పిన ప్రమాదం - విద్యార్థులకు బోరు నీరే త్రాగునీరు**

**సూర్య మల్లాపూర్**

ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు పౌష్టికాహారం అందించటమే ధ్యేయంగా ప్రభుత్వం నూతనంగా వినూత్న కార్యక్రమాలు చేపట్టినప్పటికి అమలుకు మాత్రం నోచుకోవడం లేదు. మండలంలోని రేగుంట గ్రామ ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం తినేముందు విద్యార్థులకు అన్నంలో బ్లీచింగ్ వాసన వెదజల్లడంతో వెనుదిరిగారు. ఉపాధ్యాయులకి సమాచారం అందడంతో ముందస్తు జాగ్రత్తగా విద్యార్థులందరిని మధ్యాహ్న భోజనానికి ఇళ్లకే పంపించారు




దింతో ప్రమాదం తప్పినట్లైంది. అయితే ఇది మొదటి సారేం కాదు.. గతంలో కూడా ఇలానే జరిగిందని విద్యార్థుల తల్లిదండ్రులు బహిరంగంగానే చెబుతున్నారు. ఉపాధ్యాయులు, వంట నిర్వహాకుల నిర్లక్ష్య వైఖరే దీనికి కారణమని సర్వత్రా విమర్శలు వెల్లువెత్తున్నాయి. గత కొంతకాలంగా విద్యార్థులకు త్రాగునీరు లేకపోవడం గమనార్హం. అసలే వేసవి కాలం ఉపాధ్యాయులకు మాత్రం ఫిల్టర్ నీరు.. విద్యార్థులు ఇంటి నుండి తీసుకొచ్చుకుంటే సరి లేదంటే బోరు నీరే దిక్కవుతొంది. స్థానిక అధికారుల పర్యవేక్షణ లోపంతోనే ఇదంతా జరుగుతుందా అనేది ప్రశ్నార్థకంగా మారింది ఏదిఏమైనా ఉన్నతాధికారులు స్పందించాల్సిన అవసరం ఎంతైనావుంది.

# యూరియా బస్తాల కొరకు బారులు తీరిన రైతులు

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**

తిమ్మాపూర్ మండలం పోలంపల్లి గ్రామంలో ఉన్నటువంటి గట్టు దుద్దెనపల్లి సహకార సంఘం యొక్క బ్రాంచి ద్వారా రైతులకు సరిపడ యూరియా బస్తాలు వరి నాట్లకు ముందు విత్తనాలను సరఫరా చేస్తుంటారు. ఇప్పుడు ఈ బ్రాంచ్ ద్వారా యూరియా బస్తాలను రైతులకు ఇవ్వడంలో దుద్దెనపల్లి సొసైటీ పూర్తిగా వెనుకబాటుతనంకు లోను అయింది.రైతులకు ఏ మేరకు బస్తాలు అవసరం ఉంటాయో కనీసం తెలుసుకోలేక రైతులకు సరిపడ దిగుమతులు చేసుకోలేక నాన ఇబ్బందులకు గురి చేస్తున్నారు. మల్లాపూర్ పోలంపల్లి నర్సింగాపూర్ చింతగుట్ట దుద్దునపల్లి గ్రామాల రైతులు ఈ సహకార సంఘాన్ని నమ్ముకొని ఫర్టిలైజర్స్ కొనుగోలు చేస్తుంటారు. కానీ ఈ సహకార సంఘం పాలకవర్గం రైతులకు పూర్తిస్థాయిలో న్యాయం చేయలేక పోతుంది. వీరికి ఇంకా ఆరు నెలల పొడిగింపు అవసరమా అని రైతులు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. ఇదే అదునుగా భావించి ప్రైవేటు ఫర్టిలైజర్ షాప్ వాళ్ళు 270 రూపాయలు ఉన్న యూరియా బస్తా 350 దాకా రైతులకు అమ్ముకుంటున్నారు. దీని ద్వారా రైతులు నష్టపోవాల్సి వస్తుంది. దీనిని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే గుర్తించి రైతులకు సరిపడా ఫర్టిలైజర్స్ ను సరఫరా చేయాలని అలాగే మార్క్ఫెడ్ ద్వారా వస్తున్నటువంటి ఫర్టిలైజర్స్ ప్రైవేట్ సంస్థలకు పోకుండా నేరుగా సహకార సంఘాలకు అందే విధంగా ప్రత్యేకమైనటువంటి విజిలెన్స్ విభాగాన్ని ఏర్పాటు చేసి రైతులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం లేని పక్షంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో రైతుల పక్షాన పోరాటాలకు సిద్ధమని సిపిఐ నాయకులు తిరుపతి హెచ్చరించారు.





# ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ జెండా ఎగరాలి

**- నరేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పని చేయాలి**

**- ఎమ్మెల్యే విజయ రమణ రావు**

**సూర్య- సుల్తానాబాద్ 01**

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పని చేయాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. మంగళవారం సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలో మంగళవారం రోజున యశోద నరహరి ఫంక్షన్ హాల్ లో ఉమ్మడి మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్,- కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి "అల్ఫోర్స్" డా. వూట్కూరి నరేందర్ రెడ్డి గెలుపు కోసం సుల్తానా బాద్, ఎలిగేడు, జూలపల్లి మండలాల్లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, పట్టభద్రులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.. ప్రతి ఒక్క పట్టభద్రుని ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలను వివరించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేసే విధంగా ప్రచారం నిర్వహించాలని సూచించారు. సంవత్సరం కాలంలోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యువతకు అందించిన ఉద్యోగాలు రానున్న రోజుల్లో చేపట్టబోయే కార్యక్రమాలను క్లుప్తంగా వివరించి కాంగ్రెస్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాన్నాయక్ దామోదర్ రావు,పట్టణ అధ్యక్షులు అబ్బయ్య గౌడ్, మండల అధ్యక్షులు చిలుక సతీష్, సమా రాజేశ్వర్ రెడ్డిలతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పట్టభద్రులు పాల్గొన్నారు.

# సూర్య కథనానికి స్పందన

**సూర్య మల్లాపూర్**

పదకొండు అయినా పత్తాలేని అధికారులు' అనే శీర్షిక నేటి దినపత్రిక సూర్య లో ఈ నెల 13న ప్రచూరితమైన కథనానికి ఉన్నతాధికారులు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సమయపాలన పాటించని అధికారులకు మెమో జారి చేసినట్లు ఎంపిడివొ శశికుమార్ తెలిపారు. సమయానుకూలంగా వీధులకు హాజరవుతూ ప్రజలకు అందుబాటులో వుండాలని లేని యెడల శాఖపరమైన చర్యలు తీసుకుంటుమాని తెలిపారు.



పదకొండైనా పత్తా లేని అధికారులు?

సూర్య మల్లాపూర్

సూర్య ఎఫెక్ట్

**సూర్య మల్లాపూర్**

గుంత ఇలా పోయెదెలా' అనే శీర్షికన మండలంలోని గొర్రెపల్లి గ్రామంలో భగీరథ పైప్ లైన్ లీకేజ్ కావడంతో స్థానిక రైతుల రాకపోకలకు ఆటంకం కలుగుతుందని నేటి దినపత్రిక సూర్యలో ఈనెల 13న ప్రచురించిన కథనానికి అధికారులు స్పందించారు. నీరు లీకేజ్ ప్రాంతంలో మరమ్మత్తులు చేపట్టి సమస్యను పరిష్కరించారు. దింతో గొర్రెపల్లి గ్రామ ప్రజలు సూర్య దినపత్రిక ప్రతినిధి కి కృతజ్ఞతలు తెలిపారు.



# హైదరాబాద్ టెండర్లు....కొత్తగూడెంలో ఎందుకు పిలుస్తున్నారు ?

**-బిగ్ బాస్ ఇలాక నుంచి ఎవరు మార్పించారు!**

**-సింగరేణి బాస్ ఉన్న కార్యాలయంలో ఇదేమి వింత**

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ అన్ని ఏరియాల్లో టెండర్లను ఆ ఏరియా పర్చేజ్ అధికారులు పిలుస్తారు కానీ హైదరాబాద్ లో సింగరేణి బాస్ ఉండే ప్రధాన కార్యాలయంలో మాత్రం కొన్ని టెండర్లు కొత్తగూడెం కార్పొరేటర్ నుండి పిలుస్తున్నారు. ఇదేమి తంతు అనేది అర్థం కాకుండా ఉంది. సింగరేణి సంస్థలో 11 డివిజన్లు ఉన్నాయి. ఏ డివిజన్ టెండర్లు ఆ డివిజన్ ల ద్వారా పిలుస్తారు. కానీ హైదరాబాద్ కి చెందిన కొన్ని టెండర్లను కార్పొరేట్ ఏరియా ద్వారా పిలుస్తున్నారు. దీని వలన తీవ్ర జాప్యం జరుగుతుంది. అదే విధంగా అనేక ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. అప్పటి సిఅండ్ఎండి నడిమెట్ల శ్రీధర్ సూచనల మేరకు హైదరాబాద్ కి చెందిన కొన్ని టెండర్లను కార్పొరేట్ ద్వారా పిలిచారు. ప్రస్తుత సిఅండ్ఎండి నేనావత్ బలరాం నాయక్ ఈ టెండర్లను హైదరాబాద్ పాత పద్ధతి ద్వారా పిలవాలని సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం(సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బల్గూరి మధు, సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐ ఎఫ్ టి యు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న లు కోరుతున్నారు.

# మహా శివరాత్రి భద్రత ఏర్పాట్లపై పరిశీలన

**- పట్టణ సీఐ వీర ప్రసాద్**

**సూర్య వేములవాడ**

రానున్న మహాశివరాత్రి జాతర నేపథ్యంలో వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి ఆలయంతో పాటు పరిసర ప్రాంతాలను మంగళవారం ఆలయ ఈఈ రాజేష్ తో కలిసి



టౌన్ సీఐ వీరప్రసాద్ సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఎస్పి అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు భద్రతా నేపథ్యం లో పరిసర ప్రాంతాలను పరిశీలించినట్లు తెలిపారు. శివరాత్రికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రణాళికతో ముందుకు వెళుతున్నట్లు పేర్కొన్నారు. మెయిన్ టెంపుల్, లడ్డు కౌంటర్, ఉచిత టిఫిన్, ఉచిత అన్నదానం,పార్కింగ్, క్యూలైన్స్,కోడె క్యూలైన్, కళ్యాణకట్ట తో పాటు ఆలయంతో పాటు పరిసర ప్రాంతాలను పరిశీలించడం జరిగిందని ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ పేర్కొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయండి

**సూర్య జమ్మికుంట**

రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై హుజురాబాద్ నియోజకవర్గం లోని హుజురాబాద్, జమ్మికుంట, పట్టణంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్. పాల్గొని ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై కాంగ్రెస్ కార్యకర్తలకు దిశా-నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడచిన సంవత్సర కాలంలో ప్రభుత్వం నిరుద్యోగులకు 55 వేల పైచిలుకు ఉద్యోగాలు అందజేసిందని,42 నియోజకవర్గాల కంటే ఈ నియోజకవర్గం నుండి భారీ మెజారిటీ ఇచ్చి హుజురాబాద్ నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.పట్టభద్రుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని దీన్ని ఓటర్ల



ఇంటికి వెళ్లి విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు.ఇతర అభ్యర్థులకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి చాలా తేడా ఉందని విద్యాసంస్థల పేరునే తన ఇంటిపేరుగా మార్చుకొని ,పట్టభద్రుల సమస్యలపై శాసనమండలిలో చర్చిస్తారని, వాటి పరిష్కారం కృషి చేస్తారని అన్నారు.గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పట్టభద్రులను ఇబ్బందులకు గురి చేసిందనీ,సమయానికి జీతాలు ఇవ్వక వారి జీవితాలతో ఆడుకుందని,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తారీఖే జీతాలు అందజేస్తున్నామని తెలిపారు.బీజేపి పార్టీ ప్రభుత్వరంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ ప్రైవేటీకరణను ప్రోత్సహిస్తుందని,దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ప్రభుత్వ రంగంతో పాటు,ప్రయివేటు రంగంలో కూడా ఉద్యోగ అవకాశాలకు ప్రభుత్వం చిత్తశుద్ధి ఉందని దీనికి సూచికగా ఇటీవలి దావోస్ పర్యటన చేసిన సీఎం రేవంత్ రెడ్డి,ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు భారీగా పెట్టుబడులు తీసుకురావడమే నిదర్శనమని అన్నారు.రాబోయే మూడు,నాలుగు నెలల్లోనే జాబ్ క్యాలెండర్ ప్రకటన చేస్తామని తెలిపారు.

## పడకేసిన పారిశుధ్యం

**సూర్య మల్లాపూర్**



ప్రత్యేకాధికారుల పాలనలో పల్లెల్లోని పారిశుధ్యం పడకేసింది. పారిశుద్ధ్య పనుల్లో భాగంగా డ్రైనేజీ లో నుంచి తొలగించిన చెత్తను గ్రామ శివారులోని డంపింగ్ యార్డ్ కి తరలించాల్సింది ఉండగా మండలంలోని రేగుంట గ్రామంలో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లు డ్రైనేజీ ల నుంచి తీసిన చెత్త ఇండ్ల ముందే పేరుకు పోతుంది. చెత్తను వెలికి తీసి నెల రోజులు గడుస్తున్నా డంపింగ్ యార్డ్ కి తరలించకపోవడంతో గ్రామపంచాయతి కార్యాలయమే పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యానికి నిలువుటద్దం పడుతొంది. నిత్యం చెత్తను తరలించే గ్రామపంచాయతి ట్రాక్టర్ రిపేర్ లో వున్నపట్టికి బాగుచేయి ంచలేదని సమాచారం. ఇదిఇలా వుంటే స్థానిక ప్రభుత్వ పాఠశాల చుట్టూ ముళ్ళ కంపలతో కంచెలా పేరుకుపోయినా.. పాఠశాలలోని మరుగుదొడ్ల దుర్వాసనను వెదజల్లుతున్నప్పటికీ పారిశుధ్య పనులు చేపట్టకపోవడంతో గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ తంతు అంతా ఎంపిడివొ ప్రత్యేకాధికారిగా వున్న గ్రామంలో జరగడం గమనార్హం. ఇప్పటికైన పారిశుధ్య పనులు చేపడతారో లేదో వేచి చూడాలి.

## నిజమైన తెలంగాణ ఎక్కడ?

### - అమరవీరులకు ఏది ఆదరణ

**సూర్య చిగురు మామిడి.**

ఎన్నో సంవత్సరాల నుండి ఉద్యమ పోరాటంలో అనేక మలుపులు తిరిగినప్పటికీ చాలామంది కవులు కళాకారులు రచయితలు సకల జనులు సబండ వర్గాలు వృద్ధుల నుండి మొదలుకొని గత బిఆర్ఎస్ ప్రభుత్వము 2000 వేల సంవత్సరం నుండి మొదలుకొని 2013 వరకు ఎన్నో పోరాటాలు చేసి వంటావార్పులు రోడ్లపైన చేసి పిల్లాపాపలతో రోడ్ల పైన ధర్నాలు చేసి భారతదేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తున్నప్పటికీ ఎన్నో తిరుగుబాటు ఉద్యమాలు చేసి పిల్లారి మారి కానుంచి కక్షగట్టి వంచన లేని కంచెకాలి కాస్తేనే తెలంగాణ వచ్చింది, ఇక బానిసలము కాలేము ఇంకా బాంచను అనలేము అని వినదించినారు. అందిన దాన్ని నిలబెట్టడానికి నిస్వార్థంగా చాలామంది మేధావులు నాలుగున్నర కోట్ల ప్రజానీకాన్ని ముందుకు నడిపించడానికి వారి వారి భావాజాల్లను, కలలను దళాలను జోడించి ఆటపాటలతోటి తెలంగాణ యాస భాషను హక్కులను ప్రజలకు కండ్లుగట్టినట్టుగా ప్రదర్శనలతోటి ప్రజలను చైతన్య పరిచారు. వారందరికీ ధన్యవాదములు ఇంత ప్రక్రియ జరిగిన తెలంగాణ వచ్చే పరిస్థితి లేదని తేలు కున్న త్యాగదనులు తెలంగాణ సాధన కంటే నా ప్రాణం గొప్పదా అని శ్రీకాంత్ చారి తన ప్రాణాలను తృణప్రాయంగా బలిచ్చారు తెలంగాణ ప్రజల కోసం అంత గొప్ప యువ అమరున్ని టి ఆర్ ఎస్ ప్రభుత్వం గుర్తించిందా దుర్మార్గంగా ప్రవర్తించింది తనతో పాటు అనేక అమరులను కనీసం కూడా గుర్తించలేదు అట్లాంటి వారిని బహుజనులైన మనమైన గుర్తించాలి కదా రాసే కాడ మనవారు లేక ఉద్యమకారుల చరిత్ర మరుగున పడుతున్నది అందుకే సమాజాహితము కోరే వాళ్ళందరూ ఒక బలమైన వేదికగా ఏర్పడాలి శక్తివంతమై మైకులను తయారు చేసుకోవాలి ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వము తెలంగాణ పోరాటానికి అమరులైన వారిని గుర్తించలని సబండవర్గాలు కోరుకుంటుంది.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**



నిరుపేదల కుటుంబాల వైద్యానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో అండగా ఉంటుందని పేర్కొన్న మన్నెంపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు.మన్నెంపల్లి గ్రామానికి చెందిన సలీమ బీ, నాంపెల్లి ఆంజనేయులు, దుర్గం శ్రీనివాస్, బీనపెల్లి నర్సయ్య, సుధగోని అశోక్ కుమార్, ఎడ్ల రమాదేవి, పొట్ట రవిలకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్ లు అందజేయడం జరిగింది.లబ్దిదారులు ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్రెడ్డికి , మంత్రి పొన్నం ప్రభాకర్ కి మానకొండూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లిసత్యనారాయణకి , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ ఎల్ గౌడ్ గడ్డం శ్రీనివాస్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.అలాగే గ్రామ లోని పలు కుల సంఘాల అధ్యక్షుల రజక సంఘ సానగొండ సంపత్ పంభాల సంఘ%శీ% గుంటి శ్రీనివాస్ మాదిగ సంఘ%శీ% పారంది మల్లేష్ ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షులు సుదాగోని పర్శరాములు, పోతుగంటి శ్రీనివాస్ ని శాలువా తో ఘనంగా సన్మానించారు అలాగే నూతన సంవత్సర క్యాలెండర్ ను పార్టీ కార్యకర్తల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.ఈ కార్యక్రమం లోమన్నెంపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముల శ్రీనివాస్ నాయి ప్రధాన కార్యదర్శి సుధాగోని శ్రీనివాస్ నాంపల్లి ఆంజనేయులు జేజేల సంపత్ పొట్ట శ్రీనివాస్ యాదవ్ తాళ్లపెల్లి కిరణ్ గౌడ్ దుర్గం శ్రీనివాస్ తాళ్ల పెల్లి కొమురయ్య బోయిని ఎల్లయ్య పార్నంది కిషన్ ఎండీ జఫర్ సానగొండ నరసింహ రాములు రావుల కృష్ణ గౌడ్ గుంటి మధుకర్ పార్నంది దుర్గయ్య గోదారి చిరణ్ కుమార్ బుర్ర వెంకటేష్ కామెర కనకయ్య ఉప్పులేటి రవీందర్ ఉప్పుల శ్రీనివాస్ అశోధ రాజమల్లు ఎండీ బషీర్ మచ్చ కొమురయ్య నాయకులు తదితరులు పాలుగోన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

### - జిల్లా మానిటరింగ్ కమిట

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలంలోని ఇటిక్యాల ఉన్నత పాఠశాల, మాడల్ స్కూల్లలో ఎఫ్.ఎ మార్కులను జిల్లా మానిటరింగ్ టీం సభ్యులు తాట్లవాయి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు బోగ రమేష్,ఇటిక్యాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సీమలదారి సదాశివ్ లు పదవ తరగతి ఎఫ్.ఎ మార్కులను,రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని ప్రభుత్వ విద్యను,ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షణ అందరి బాధ్యత అని అన్నారు.వార్షిక పరీక్షల్లో శతశాతం ఫలితాలు సాధించాలని,ఆదిశగా విద్యార్థులు కష్టపడి చదివి ధైర్యం తో భయం లేకుండా పరీక్షలు వ్రాయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మానిటర్ టీం సభ్యులు చెరుకు మహేశ్వర శర్మ, బొమ్మకంటి రవి కుమార్,వేముగంటి గిరిధర్, మండలోజు రవీందర్,ఆర్.యు.పి.పి.రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్,గాజంగి రాజేశం పాల్గొన్నారు.

## యువత క్రిప్టో కరెన్సీ జోలికి వెళ్లద్దు

**సూర్య కొత్తపల్లి.....**



యువత ,ప్రజలు ,విద్యార్థులు క్రిప్టో కరెన్సీ జోలికి వెళ్లద్దు అని కొత్తపల్లి మాజీ ఉపసర్పంచ్, సామాజిక సేవకులు , అను మల్ల చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిప్టోలో పెట్టుబడుల పేరిట మోసాలు జరుగుతున్నాయని ఫేక్ స్క్రీన్ షాట్స్ తో వాట్సాప్ గ్రూపులో ప్రకటనలు వస్తున్నాయని నకిలీ యాప్స్ వెబ్సైట్ తో వల వేస్తున్నారని రిజిస్ట్రేషన్ పేరిట మీ డేటా మొత్తం చోరీ చేస్తున్నారని బ్యాంకు ఖాతా క్రెడిట్ కార్డ్ వివరాలు కాజేస్తూ ఉన్నారని దయచేసి ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని పిలుపునిచ్చారు.అత్యాశకు వెళ్లద్దు అని అప్రమత్తంగా ఉండాలని ప్రతి ఒక్కరిని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట అను మల్ల మిత్ర మండలి సభ్యులు సభ్యులు ఉన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థులకు, తల్లిదండ్రులకు స్పోర్ట్స్ మీట్

**సూర్య కరీంనగర్ టౌన్**








స్థానిక వావిలాలపల్లిలోని శ్రీ చైతన్య పాఠశాలలో మంగళవారం రోజున విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు స్పోర్ట్స్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఏజీఎం రాజు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.తర్వాత తల్లిదండ్రులను ఉద్దేశించి శ్రీ చైతన్య అంటే కేవలం చదువులోనే కాదు ఆటపాటలో కూడా ముందుంటుందని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరము స్పోర్ట్స్ డే నిర్వహిస్తామనీ, విద్యార్థుల వారి తల్లిదండ్రుల కలలను సాకారం చేయడానికి శ్రీ చైతన్య యాజమాన్యం ఎప్పుడు ముందుంటుందని పేర్కొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులకు వివిధ రకాల ఆటలను ఆడించి అందులో గెలుపొందిన వారికి బహుమతుల ప్రధానం చేయడం జరిగింది. విద్యార్థులు తల్లిదండ్రులతో కలసి పాఠశాలలో ఆడుకోవడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ తిరుమల్, డి ఎం సదాశివరెడ్డి,కోఆర్డినేటర్ ప్రవీణ్,డీన్ శ్రీధర్, ఏవో సందీప్ కుమార్, ఇంచార్జ్ శిరీష ,శ్రీజ,జోనల్ పిఈటి శ్రీకాంత్, పిఈటిలు,ఉపాధ్యాయులు, విద్యార్థి విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి ని గెలిపించండి

**సూర్య, వీణవంక**

పట్టభద్రుల ఎమ్మెల్సీ కరీంనగర్ - నిజామాబాద్ - మెదక్ - ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల బిజెపి అభ్యర్థి డాక్టర్ చిన్నమలై అంజిరెడ్డి కి మద్దతుగా మంగళవారం వీణవంక మండలం పోతిరెడ్డిపల్లిలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు బత్తిని నరేష్ గౌడ్ అధ్యక్షతన గ్రామ బూత్ నంబర్ 344, 345 లో భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి సిహెచ్ నరసింహ రాజు ముఖ్య అతిథిగా హాజరై ప్రతి ఇంటికి వెళ్లి గ్రాడ్యుయేటర్స్ ని కలిసి బిజెపి అభ్యర్థిని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎమ్మెల్సీ కౌన్సిల్ లోకి నిరుద్యోగుల గురించి ప్రశ్నించే గొంతుగా డాక్టర్ చిన్నమలై అంజి రెడ్డిని పంపించండని, అలాగే ప్రభుత్వ ఉద్యోగుల అనేక సమస్యలపై నిరంతరం పోరాడే వ్యక్తి అని, డాక్టర్ చిన్నమాలై అంజి రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించగలరని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ గొడుగు వినోద్, ప్రబారీలు తిప్పని సమ్మయ్య, ఉడుత కుమార్, నాయకుడు హరీష్ రెడ్డి, అరవింద్, ఓదెలు తదితరులు పాల్గొన్నారు.



## సామాజిక సేవలో విద్యార్థులు,యువత పాల్గొనాలి

**సూర్య కొత్తపల్లి.....**



సామాజిక సేవలో యువత ,విద్యార్థులు నిరంతరం పాల్గొనాలని బీసీ రాజ్యాధికార సమితి ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానంద నేతాజీ సుభాష్ చంద్రబోస్ పూర్తితో నేటితరం యువత ముందుకు వెళ్లాలని తెలిపారు. విద్యార్థులు యువత ఆల్కహాల్ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు.

## గర్జనపల్లి గ్రామంలో వెలిసిన ఎల్లమ్మ తల్లి

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం గర్జనపల్లి గ్రామంలో ఎల్లమ్మ వెలిసింది. ఊరు పొలిమేర లోని పల్లె ప్రకృతి మనం పక్కన నీలగిరి ప్లాంటేషన్ లో ఎల్లమ్మ తల్లి విగ్రహం ఏర్పడింది ఎల్లమ్మ తల్లి వెలిసిందని తెలుసుకున్న గ్రామ ప్రజలు చూసేందుకు పెద్ద ఎత్తున ఎల్లమ్మ తల్లి నీ చూశారు దానితో సమాచారం అందుకున్న ఫారెస్ట్ అధికారులు పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని స్థానికుల తో వాగ్వివాదం చోటుచేసుకుంది మేము మొక్కకు బదులు మొక్కలను చెల్లించుకుంటామని మా గ్రామ దేవతను పూజించుకోవడం తప్ప అని అధికారులను ప్రశ్నించిన గ్రామస్తులు ఎల్లమ్మ తల్లికి పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.

# రానున్న ఎన్నికల్లో పార్టీ నాయకుల గెలుపు కోసం కృషి చేయాలి.

## - జిల్లా తాజా మాజీ జడ్పీ చైర్ పర్సన్ వసంత

**సూర్య,రాయికల్**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకుల గెలుపు కోసం కృషి చేయాలనీ జిల్లా తాజా మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావా వసంత సురేష్ అన్నారు.రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో బి.ఆర్.యస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో జిల్లా తొలి జడ్పీ చైర్మన్ దావ వసంత సురేష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కెసిఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి అందరూ కష్టపడి పని చేసి,వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బి.ఆర్.యస్ బలపర్చిన అభ్యర్థులను గెలిపించుకునే విధంగా కార్యకర్తలు అందరూ కృషి చేయాలని ఆమె అన్నారు.కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలను ప్రజల పక్షాన ఎప్పటికప్పుడు ఎండగడుతూ ఉండాలన్నారు.ముఖ్యంగా ఇటిక్యాల గ్రామం




బిఆర్ఎస్ పార్టీకి ఆయువుపట్టుగా వుందన్నారు.భవిష్యత్ లో పార్టీ ప్రతి కార్యకర్త కు అండగా వుంటుందని,ఎవరు ఆధైర్య పడవద్దని రానున్న రోజుల్లో పార్టీ అధికారంలోకి వస్తుందని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో రాయికల్ మండల పార్టీ అధ్యక్షులు బర్కం మల్లేష్,పార్టీ మండల కోఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు వెల్ముల ప్రతాప్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి కొండపల్కుల రత్నకర్రావుమాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్లు ఎలగందుల ఉదయశ్రీ,మారంపెల్లి రాణి,మాజీ వైస్ చైర్మన్ కొల్లూరి వేణు,మండల మహిళ విభాగం అధ్యక్షురాలు స్పందన సాగర్ రావు,మండల ఎస్సి విభాగం అధ్యక్షులు నీరటి శ్రీను,మండల సమన్వయ కమిటీ సభ్యులు కంటే గంగారాం,మాజీ ఎంపీటీసీ పోతవేని రాజేందర్ గౌడ్,మాజీ సర్పంచ్ మరిపెల్లి నారాయణగౌడ్ ,గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి నాయిని శ్రీనివాస్ గౌడ్,సీనియర్ నాయకులు రోట్టే శ్రీనువాస్, గ్రామ యూత్ విభాగం అధ్యక్షులు కొక్కెర చంద్రశేఖర్, మండల నాయకులు అనుమల్ల మహేష్ ,రుక్కు, రఘునాథ్ ,సోమన్న యాదవ్, లక్ష్మీ ,గ్రామ బి.ఆర్.యస్ నాయకులు సిరికొండ రాజు,మల్లారెడ్డి ,రవి,కనకయ్య,కట్లె రాజు,అరవింద్,నల్ల శ్రీకాంత్, గుర్రపు సురేష్,పెద్దులు మహిళా కార్యకర్తలు రాదక్క, గంగు,విజయ,లత కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఈనెల 20న ఇటిక్యాల్ లో ఉచిత కంటి వైద్య శిబిరం

**సూర్య,రాయికల్**

రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈనెల 20 వతేదీ గురువారం రోజున ఇటిక్యాల గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు రాయికల్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు మచ్చ శేఖర్ తెలిపారు.కరీంనగర్ రేకుర్తి కంటి వైద్యులు శిబిరానికి హాజరై కంటి పరీక్షలు చేసి మోతే బిందు ఆపరేషన్ అవసరమైన వారిని గుర్తించి,రేకుర్తి కరీంనగర్ కంటి వైద్య హాస్పిటల్ లో కంటి ఆపరేషన్ చేయనున్నట్లు తెలిపారు.ఇట్టి శిబిరం రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉదయం 9 గంటల 30 నిమిషాల నుండి మధ్యాహ్నం 2 గంట వరకు నిర్వహించబడుతుందని పేర్కొన్నారు.శిబిరానికి వచ్చేవారు తెల్ల రేషన్ కార్డు,ఆధార్ కార్డు,ఫోన్ నెంబర్ తీసుకురావాలని తెలిపారు.సమాచారం కొరకు ప్రోగ్రాం చైర్మన్ కొమ్ముల ఆది రెడ్డి 9441057050,కో చైర్మన్ బొగ్గం అంజిరెడ్డి 9949681986,కనపర్తి శ్రీనివాస్ 9849366019,మండలోజు శ్రీనివాస్ 9949325389 చరవాణిలో సంప్రదించాలని తెలిపారు.

## గ్రాడ్యుయేట్స్,ఉపాధ్యాయుల కోసం పోరాడింది బిజెపి

**3సూర్య, చొప్పదండి**



భారతీయ జనతా పార్టీ బలపరిచిన ఉమ్మడి కరీంనగర్ అదిలాబాద్ నిజామాబాద్ మెదక్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సి.అంజి రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని బిజెపి కరీంనగర్ జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ పట్టబద్రుల్ని కోరారు.మంగళవారం చొప్పదండి పట్టణ అధ్యక్షుడు చిల్ల శ్రావణ్ ఆధ్వర్యంలో పలు వార్డ్ లలో బిజెపి నాయకులు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. గతంలో గెలిచిన టిఆర్ఎస్, కాంగ్రెస్ ఎమ్మెల్సీలు నిరుద్యోగుల పక్షాన కానీ వారి సమస్యల్ని శాసనమండలి లో ఏనాడు ప్రస్తావించలేదన్నారు.తెరాసకు అభ్యర్థులు కరువ య్యారని, అధికార పార్టీకి గ్రాడ్యుయేట్ అభ్యర్థి తప్ప టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి లేరని అన్నారు.గ్రూప్1 ఉద్యోగుల కోసం, ఉపాధ్యా యుల కోసం పోరాటం చేసి జైలుకు వెళ్లిన చరిత్ర కేంద్ర మంత్రి బండి సంజయ్ ది అన్నారు. కార్యక్రమంలో గుండేటి శివశంకర్, జిట్ట కుమార్, తాడూరి రామకృష్ణ, అనుమండ్ల కోటేష్, అర్థవెల్లి శ్రీనివాస్, స్వర్గం కళ్యాణ్, గంగు సంపత్, జాగిరి రాజేందర్, దూస రాజు తదితరులు ఉన్నారు.

## యువత క్రిప్టో కరెన్సీ జోలికి వెళ్లద్దు

**సూర్య కొత్తపల్లి.....**

యువత ,ప్రజలు ,విద్యార్థులు క్రిప్టో కరెన్సీ జోలికి వెళ్లద్దు అని కొత్తపల్లి మాజీ ఉపసర్పంచ్, సామాజిక సేవకులు , అను మల్ల చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిప్టోలో పెట్టుబడుల పేరిట మోసాలు జరుగుతున్నాయని ఫేక్ స్క్రీన్ షాట్స్ తో వాట్సాప్ గ్రూపులో ప్రకటనలు వస్తున్నాయని నకిలీ యాప్స్ వెబ్సైట్ తో వల వేస్తున్నారని రిజిస్ట్రేషన్ పేరిట మీ డేటా మొత్తం చోరీ చేస్తున్నారని బ్యాంకు ఖాతా క్రెడిట్ కార్డ్ వివరాలు కాజేస్తూ ఉన్నారని దయచేసి ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని పిలుపునిచ్చారు.అత్యాశకు వెళ్లద్దు అని అప్రమత్తంగా ఉండాలని ప్రతి ఒక్కరిని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట అను మల్ల మిత్ర మండలి సభ్యులు సభ్యులు ఉన్నారు.

## గుమ్లాపూర్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడికి సన్మానం

**సూర్య, చొప్పదండి**

తెలంగాణ గణిత పోరం చొప్పదండి, కరీంనగర్ రూరల్ మండల శాఖల ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుమ్లాపూర్ ప్రధానోపాధ్యాయులు వి.రవీందర్ రెడ్డి వచ్చే నెలలో పదవి విరమణ పొందుతున్నందున వారిని గణిత ఉపాధ్యాయులు,చొప్పదండి మండల నోడల్ అధికారి పి.మోహన్, జె .శ్రీనివాస్ హెచ్ ఎం జడ్పి హై స్కూల్ గర్ల్స్ చొప్పదండి ఆధ్వర్యంలో శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రవీందర్ రెడ్డి గణిత ఉపాధ్యాయునిగా మంచి సేవలందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గణితపోరం చొప్పదండి , కరీంనగర్ రూరల్ మండల శాఖల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు కానిగంటి రాజమౌళి, యస్.సురేందర్ , ఏం.రాజన్న,నాగభూషణం, జిల్లా కౌన్సిలర్స్ డి.గంగేశం, ఆర్. రవీందర్ , జి. గంగాధర్, సమత, ప్రభాకర్ ,రిసోర్స్ పర్సన్ సంజీవ చారి , గణిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

### - జిల్లా మానిటరింగ్ కమిట

**సూర్య,రాయికల్**

రాయికల్ మండలంలోని ఇటిక్యాల ఉన్నత పాఠశాల, మాడల్ స్కూల్లలో ఎఫ్.ఎ మార్కులను జిల్లా మానిటరింగ్ టీం సభ్యులు తాట్లవాయి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు బోగ రమేష్,ఇటిక్యాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సీమలదారి సదాశివ్ లు పదవ తరగతి ఎఫ్.ఎ మార్కులను,రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని ప్రభుత్వ విద్యను,ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షణ అందరి బాధ్యత అని అన్నారు.వార్షిక పరీక్షల్లో శతశాతం ఫలితాలు సాధించాలని,ఆదిశగా విద్యార్థులు కష్టపడి చదివి దైర్యం తో భయం లేకుండా పరీక్షలు వ్రాయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మానిటర్ టీం సభ్యులు చెరుకు మహేశ్వర శర్మ, బొమ్మకంటి రవి కుమార్,వేముగంటి గిరిధర్, మండలోజు రవీందర్,ఆర్.యు.పి.పి.రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్,గాజంగి రాజేశం పాల్గొన్నారు.

## సామాజిక సేవలో విద్యార్థులు,యువత పాల్గొనాలి

**సూర్య కొత్తపల్లి.....**

సామాజిక సేవలో యువత ,విద్యార్థులు నిరంతరం పాల్గొనాలని బీసీ రాజ్యాధికార సమితి ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానంద నేతాజీ సుభాష్ చంద్రబోస్ పూర్తితో నేటితరం యువత ముందుకు వెళ్లాలని తెలిపారు. విద్యార్థులు యువత ఆల్కహాల్ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు.

## గర్జనపల్లి గ్రామంలో వెలిసిన ఎల్లమ్మ తల్లి

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మండలం గర్జనపల్లి గ్రామంలో ఎల్లమ్మ వెలిసింది. ఊరు పొలిమేర లోని పల్లె ప్రకృతి మనం పక్కన నీలగిరి ప్లాంటేషన్ లో ఎల్లమ్మ తల్లి విగ్రహం ఏర్పడింది ఎల్లమ్మ తల్లి వెలిసిందని తెలుసుకున్న గ్రామ ప్రజలు చూసేందుకు పెద్ద ఎత్తున ఎల్లమ్మ తల్లి నీ చూశారు దానితో సమా చారం అందుకున్న ఫారెస్ట్ అధికారులు పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని స్థానికుల తో వాగ్వివాదం చోటుచేసుకుంది



## 17 యేళ్లుగా ఓకే గనిలో...ఇక్కడే పదోన్నతులు

### - మేనేజర్...పీవో....జిఎం గా

### - అడ్రియాల గనికి సేవలందిస్తున్న "కొలిపాక "

**సూర్య, సెంటినరీ కాలనీ**

దేశంలోనే అతిపెద్ద గని అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ లో 17 యేళ్లుగా సేవలందిస్తున్న కొలిపాక నాగేశ్వర్ రావు కు ఇక్కడే జనరల్ మేనేజర్ గా పదోన్నతి లభించింది. సింగరేణి సంస్థ లో 09.08.1987 లో మైనింగ్ జెఏంఈటి గా ఉద్యోగంలో చేరారు. 1993 లో అండర్ మేనేజర్ గా, 1999లో జెకె-5 లో అసిస్టెంట్ మేనేజర్ గా విధులు నిర్వహించారు. 18.08.2008 లో అడ్రియాల గనిలో ఆపరేషన్స్ మేనేజర్ గా విధుల్లో చేరాడు. 30.06.2017 లో ఇదే గనిలో ప్రాజెక్ట్ ఆఫీసర్ గా పదోన్నతి పొందారు. ఇదే గనిలో 16.02.2025 లో జనరల్ మేనేజర్ గా పదోన్నతి పొందారు. 31.10.2027 లో పదవీ విరమణ పొందనున్నారు. ఇక అసలు విషయం ఏమిటంటే అడ్రియాల గనిలో ఉద్యోగం చేయాలంటే ఇది ఒక ఛాలెంజ్. ఈ గని లో 17 యేళ్ళు గా ఆయన ఇక్కడే విధులు నిర్వహిస్తున్నాడు. ఈ గనిని నడిపించాలంటే అనుభవగ్యుడైన కొలిపాక నాగేశ్వర్ రావు తోనే సాధ్యమని యాజమాన్యం భావించింది. దీంతో ఆయనకు ఇక్కడే ప్రమోషన్ కల్పించారు. 17 ఏళ్లుగా పనిచేస్తున్న కొలిపాక నాగేశ్వర్ రావు కు ఇక్కడే రిటైర్మెంట్ అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

**పదోన్నతి పొందిన జిఎం కు సన్మానం :-**

అడ్రియాల గని ప్రాజెక్ట్ ఆఫీసర్ కొలిపాక నాగేశ్వరరావు కు ఏపీఏ జీఎం గా పదోన్నతి లభించింది. ఈ మేరకు నూతనంగా జీఎంగా ఎంపికైన నాగేశ్వరరావును జిఎం కార్యాలయంలో పలువురు అధికారులు ఘనంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటు జీఎం బండి సత్యనారాయణ, ఈఅండ్ఏం ఎజిఎం యాదయ్య, పర్చేస్ డిజిఎం పాముల సుధాకర్, ఐటీ డిజిఎం రాజేశ్వరి, పిఏ లు గోలి అనిల్, ఫాతిమా, తదితరులు పాల్గొన్నారు.



## శిథిలమైన నాళాలను పునర్నిర్మించండి

**సూర్య-గోదావరిఖని:**

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఎక్కడ కూడా మురుగునీరు నిలిచిపోకుండా శిథిలమైన నాళాలను పునర్నిర్మించాలని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ (ఎఫ్ఎసి) జె.అరుణశ్రీ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని 10, 38, 39 డివిజన్ లలో పర్యటించిన ఆమె ఉపరితల కాలువలను పరిశీలించారు. 2ఎ ఇంక్లయిన్ మోరీ వద్ద శిథిలమైన నాలా కారణంగా మురుగు నీరు నిలిచిపోయిన నేపథ్యంలో సాధ్యమైనంత త్వరగా పునర్నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని చేపట్టాలని ఆదేశించారు. వర్షా కాలంలో లోతట్టు ప్రాంతాలు ముంపుకు గురి కాకుండా వరద నీటి కాలువల నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. 39 వ డివిజన్ లోని ఎన్టీపీసీ డంపింగ్ యార్డ్ ను పరిశీలించి చెత్త పేరుకుపోకుండా కుప్పలను ఎప్పటికప్పుడు తొలగించాలని, నిబంధనలకు విరుద్ధంగా చెత్తను తగలబెట్టరాదని అన్నారు. అదనపు కలెక్టర్ వెంట నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ వెంకటస్వామి, ఎస్ఈ శివానంద్, డిఈఈ జమీల్ తదితరులు ఉన్నారు.

# గ్రాడ్యుయేట్స్ కు కొండంతా అండ కాంగ్రెస్ ప్రభుత్వం

## - కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

గ్రాడ్యుయేట్స్, నిరుద్యోగులకు నిరంతరం కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని, రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయానికి గ్రాడ్యుయేట్స్ కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తోనే నిరుద్యోగులకు న్యాయం జరుగుతుందని తెలిపారు.మంగళవారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ నిరుద్యోగులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహర్నిశలు పాటు పడుతున్నారని పేర్కొన్నారు. దేశ చరిత్రలోనే అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 55 వేల ఉద్యోగాలను కాంగ్రెస్ ప్రభుత్వం భర్తీ చేసిందని తెలిపారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే ఏ రాష్ట్రంలోనూ ఇంత పెద్ద ఎత్తున ఉద్యోగాలు కల్పించలేదని, కేవలం తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం తోనే ఇది సాధ్యమైందని పేర్కొన్నారు. గ్రాడ్యుయేట్లకు, నిరుద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేస్తుందని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో గ్రాడ్యుయేట్లు, నిరుద్యోగులు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని, ఇతర పార్టీ అభ్యర్థులకు ఓట్లు వేసి మోసపోవద్దని సూచించారు. ఇతర అభ్యర్థులు చెబుతున్న మోసపూరిత హామీలను నమ్మవద్దని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని ఎమ్మెల్సీ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రాడ్యుయేట్లను కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో బిజెపి నాయకులు లేనిపోని హామీలు గుప్పిస్తూ గ్రాడ్యుయేట్లను మరోసారి మోసం చేసేందుకు వస్తున్నారని, వారి పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రంలో గ్రాడ్యుయేట్ల సమస్యల పరిష్కారానికి ఏ మేరకు కృషి చేశారో వెల్లడించాలని డిమాండ్ చేశారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా



ఇక్కడ మాత్రం అనేక హామీలు ఇస్తూ గ్రాడ్యుయేట్లను మోసం చేసేందుకు బిజెపి నేతలు వస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ అభ్యర్థి గెలిస్తేనే గ్రాడ్యుయేట్లు, నిరుద్యోగుల సమస్యల పరిష్కారం అవుతాయని, గ్రాడ్యుయేట్లు కాంగ్రెస్ పార్టీని ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆశీర్వదించాలని కోరారు. నిరుద్యోగులు, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తున్నదని వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ నిర్మూలనకు పెద్ద ఎత్తున పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నదని చెప్పారు. అన్ని రంగాల్లో తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రగామిగా తయారు చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నదని తెలిపారు. ఇందుకోసం ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గ్రాడ్యుయేట్లు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రాజేందర్ రావు కోరారు.

# కాంగ్రెస్ విజయం కోసం కృషి చేయాలి

## - వొడితల ప్రణవ్ బాబు

**సూర్య, హుజురాబాద్**

రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కృషి చేయాలని హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వి. ప్రణవ్ బాబు మంగళవారం హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గంలోని వివిధ మండలాల కార్య కర్తలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన సంవత్సర కాలంలో ప్రభుత్వ నిరుద్యోగులకు 55 వేల పై చిలుకు ఉద్యోగాలు అందజేసిందని, 42 నియోజకవర్గాల కంటే ఈ నియోజకవర్గం నుండి భారీ మెజారిటీ ఇచ్చి హుజురాబాద్ నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. పట్టభద్రుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని, దీన్ని ఓటర్ల ఇంటికి వెళ్లి విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు.




ఇతర అభ్యర్థులకు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి చాలా తేడా ఉందని, విద్యాసంస్థల పేరునే తన ఇంటి పేరు గా మార్చుకొని, పట్టభద్రుల సమస్యల పై శాసనమండలిలో చర్చిస్తారని, వాటి పరిష్కారం కృషి చేస్తారని అన్నారు. గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పట్టభద్రులను ఇబ్బందులకు గురి చేసిందని, సమయానికి జీతాలు ఇవ్వక వారి జీవితాలతో ఆడుకుందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ ఉద్యో గులకు ఒకటో తారీఖే జీతాలు అందజేస్తున్నా మని తెలిపారు. బిజెపి పార్టీ ప్రభుత్వరంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ ప్రైవేటీకరణను ప్రోత్సహిస్తుందని, దేశంలో ప్రభుత్వ రంగ సంస్థ లను కాపాడే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.ప్రభుత్వ రంగంతో పాటు ప్రైవేట్ రంగంలో కూడా ఉద్యోగ అవకాశాలకు ప్రభు త్వం చిత్తశుద్ధి ఉందని, దీనికి సూచికగా ఇటీవలి దావోస్ పర్యటన చేసిన సీఎం రేవంత్ రెడ్డి,ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు భారీగా పెట్టుబడులు తీసుకురావడమే నిదర్శ నమని అన్నారు. రాబోయే మూడు, నాలుగు నెల ల్లోనే జాబ్ క్యాలెండర్ ప్రకటన చేస్తామని తెలి పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**సూర్య ఎండపల్లి**

మండలంలోని పడకల్ గ్రామానికి చెందిన వడ్కాపురం జెన్నమ్మ కుమారుడు శ్రీనివాస్ గత తొమ్మిది నెలల క్రితం మృతి చెందిన విషయం తెలిసిందే ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యుల ఆర్థిక స్థితిగతులు తెలుసుకొని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొనుగోటి శ్రీనివాసరావు (బాపు) తక్షణ ఆర్థిక సహాయంగా 5000 రూపాయలు అందించడం జరిగింది. వారితో పాటు పోలాడి కిషన్ రావు 2000, పేరాల శ్రీపతిరావు 1000, తూకుంట్ల వసంతరావు 1000, బద్దెనపల్లి లచ్చయ్య 1000,గాదే విజయకుమార్ 1000,,కంది విష్ణు 1000 రూపాయల్ని, తాజా మాజీ సర్పంచ్ , కంది లావణ్య విష్ణు వడకాపురం లక్ష్మణ్ వడకాపురం అశోక్ వడ కాపురం అంజయ్య సమక్షంలో తల్లి జెన్నమ్మ బార్య శ్యామలకు అందించారు, కాగా ఆర్థిక సహాయం అందించడం పట్ల కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## హే చికీత చిత్రం షూటింగ్ ప్రారంభం

**సూర్య సారంగాపూర్**

అభినవ్ మణికంఠ, దివిజా ప్రభాకర్, తన్మయి ప్రధాన పాత్రలు పోషిస్తున్న హే చికీత చిత్రం షూటింగ్ మంగళవారం సారంగాపూర్ మండలం నాగునూరు, లచ్చుక్కపేటలో ప్రారంభమైంది. నాగునూరు లచ్చుక్కపేటకు చెందిన ధన్ రాజ్ లెక్కల దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రానికి సంబంధించి ఉదయం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అమరావతి మూవీ మేకర్స్, సుందరకాండ మోషన్ పిక్చర్స్ బ్యానర్లపై గరుడవేగ అంజి, అశోక్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. నాగునూరు, లచ్చుక్క పేటతో సహా జిల్లాలోని పలు లొకేషన్లలో ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. పృథ్వీరాజ్, దేవి ప్రసాద్, ప్రభాకర్, డైరెక్టర్ వీర శంకర్, బలగం సుజాత, గంగవ్వ, ముక్కు అజయ్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. చరణ్ అర్జున్ సంగీతం అందిస్తున్నారు. నిర్మాతలు గరుడవేగ అంజి, అశోక్, కళాశ్రీ గుండేటి రాజు తదితరులు పాల్గొన్నారు.





## మృతుడు కుటుంబాన్ని పరామర్శించిన ముత్యాల జగన్ రెడ్డి

**సూర్య గన్నేరువరం**

గన్నేరువరం మండలం హన్మాజిపల్లి గ్రామంలో అమ్మిగల్ల నర్సయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా మంగళవారం MJR యువ ఫౌండేషన్ తరుపున మాన కొండూర్ అసెంబ్లీ కన్వీనర్  ముత్యాల జగన్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను, పరామర్శి ంచినారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇవ్వటం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంతలా స్వామి రెడ్డి గోవర్ధన్ రెడ్డి, వీరగోని వెంకటేష్ ,నందికొండ స్వామి రెడ్డి, చంద్రశేఖర్, సుధాకర్, అనిల్ ,భామండ్ల రాజు, తదితరులు పాల్గొన్నారు.

## అప్మెల్ చైర్మన్ గా ఎన్.వి.కె.

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ కు అనుబంధంగా నడుస్తున్న విజయవాడ లోని ఆంధ్రప్రదేశ్ హెవీ మెషినరీ అండ్ ఇంజనీరింగ్ లిమిటెడ్ సంస్థ చైర్మన్ గా ఎన్.వి.కె.శ్రీనివాస్ ను  సింగరేణి సిఅండ్ఎండి నేనావత్ బలరాం నాయక్  నియమించారు. ఈ కంపెనీ కి సిఅండ్ఎండి ఉండగా దీనిని విభజించి చైర్మన్ గా ఈయనను నియమించారు. గతంలో అడ్రియాల గని జీఎం నుంచి డైరెక్టర్(ఆపరేషన్స్) గా పదోన్నతి పొందారు. గత ఆరు నెలలుగా ఆయన డైరెక్టర్ విధులకు దూరంగా ఉన్నారు. ఈ క్రమంలో కొత్త డైరెక్టర్(ఆపరేషన్స్) గా ఎల్.వి.సూర్యనారాయణ నియమితులయ్యారు. దీంతో ఈ పదవికి ఎన్.వి.కె.శ్రీనివాస్ ను నియమించారు.

## మోడల్ స్కూల్లల్లో అవగాహన సదస్సు

### మహిళా శిశు సంరక్షక శాఖావారి ఆధ్వర్యంలో

**సూర్య చిగురుమామిడి.**




 చిగురుమామిడి మండలం ములకనూరు మోడల్ స్కూల్లో మహిళా శిశు సంరక్షక శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందులో భాగంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రతినిధులు కవిత,శైలజ మాట్లాడుతూ విద్యార్థులపై సోషల్ మీడియా ప్రభావం ఏ విధంగా ఉంటుందో,విద్యార్థులు వారి బంగారు భవిష్యత్తును ఏ విధంగా కోల్పోతున్నారో వాస్తవిక సంఘటనల ఆధారంగా వివరించారు.మత్తు పదార్థాల బారిన పడకుండా బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ హర్జిత్ కౌర్, తెలుగు ఉపాధ్యాయ బృందం సరిత ఝాన్సీ పావని, రమ్య పాల్గొన్నారు.

## ప్రభుత్వ విధానాల పట్ల పి.డి.ఎస్.యు నిరసన

**సూర్య, హుజురాబాద్:**

హుజురాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎదురుగా సోమవారం పి.డి.ఎస్.యు నాయకులు కేంద్ర ప్రభు త్వ విధానాల పట్ల నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు అంగిడి కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విద్యారంగాన్ని కాషాయీకరణ చేస్తుందన్నారు. కార్పొరేటర్ రంగానికి కేంద్రం పెద్దపీట వేస్తూ సామాన్య, మధ్య తరగతి వర్గాలకు మొండి చేయి చూపిస్తుందని అన్నారు. బడ్జెట్ లో తెలంగాణకు పూర్తి అన్యాయం జరిగిందని, కేంద్ర మంత్రులు మన రాష్ట్రాల నుండి ఉన్నప్పటికీ వారు ఏమి నిధులు తీసుకురాలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు నాయకులు వర్కొలు రాజు, మింటు, రామ్ చరణ్, అభినవ్, బొక్కల రాజు, సాయి తదితరులు పాల్గొన్నారు.



# బాధ్యతగా వ్యవహరిస్తున్నాం

## - ఫ్రీ మస్టర్లు ఎవరరూ తీసుకోవడం లేదు - ఏఐటియుసి నాయకులు మడ్డి ఎల్లయ్య

**సూర్య-గోదావరిఖని**

సింగరేణి కాలరీస్ లో గుర్తింపు సంఘంగా గెలిచిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) గెలిచిన నాటి నుంచి బాధ్యత గా వ్యవహరిస్తూ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం జరుగుతుందని ఆ యూని యన్ ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లయ్య, కేంద్ర కార్యదర్శి కవ్వంపెల్లి స్వామి, ఆర్జీ-1 బ్రాంచ్ కార్యదర్శి ఆరెల్లి పోషం తెలిపారు. ఈ మేరకు మంగళవారం పట్టణంలోని భాస్కర్ రావు భవన్ లో జరిగిన ఏఐటియుసి ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. సింగరేణి వ్యాప్తంగా ఎక్కడ కూడా ఏఐటియుసి నాయకులు ఫ్రీ మస్టర్లు తీసుకోవడం లేదని, ఏఐటియుసి నాయకులు అందరు విధులు నిర్వహిస్తూ గనులపై కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం జరుగుతుందని



వివరించారు. హెచ్ఎంఎస్ నాయకుడు రియాజ్ అహ్మద్ ఏఐటియుసి పై లేనిపోని ఆరోపణలు చేయడం కొత్తేమీ కాదని, కార్మికులకు వాస్తవాలు ఏంటో తెలుసునని అన్నారు. రియాజ్ అహ్మద్ ఆరోపణలను ఖండిస్తున్నట్లు వారు తెలిపారు. సింగరేణి లో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు రాకముందు నుంచే కార్మికుల సమస్యల పరి ష్కారం కోసం ఏఐటియుసి నిరంతరం పోరా డుతూ వస్తుందని, నేడు కార్మికులు అనుభవి స్తున్న అనేక హక్కులు ఏఐటియుసి పోరాటం ద్వారానే సాధించుకోవడం జరిగిందని, సింగరేణి లో గుర్తింపు సంఘం ఎన్నికలు ప్రారంభమైన దగ్గర నుంచి నేటి వరకు ఏఐటియుసి నాలుగు సార్లు గుర్తింపు సంఘం గా గెలిచిందని గుర్తు చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాల వల్ల సింగరేణి లో నూతన గనులు రావడం లేదని, సంస్థ రక్షణ కోసం, అభివృద్ధి కోసం, కార్మికుల సంక్షేమం కోసం వారి హక్కుల సాధన కోసం ఏఐటియుసి చేస్తున్న పోరాటాలను చూసి తమ ఉనికి భంగం ఎక్కడ కలుగుతుందో అనే భయం కొంతమంది నాయకుల్లో మొదలైం దని అన్నారు. ఏఐటియుసి పై ఆరోపణలు చేయడమే పనిగా పెట్టుకున్న నాయకులు ఇప్పటికైనా చౌకబారు మాటలు, విమర్శలు మానుకోవాలని వారు హితవు పలికారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి నాయకులు తాళ్ళపెల్లి మల్లయ్య, చెప్యాల మహేందర్ రావు, వొడ్నాల మల్లయ్య, గాండ్ల కుమార్, సిరిసిల్ల మల్లేష్, జెర్రిపోతుల దేవయ్య పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్ కరపత్ర ఆవిష్కరణ

**సూర్య సిరిసిల్ల టౌన్**



భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 24,25 తేదీలలో పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించే టాలెంట్ టెస్ట్ కరపత్రాలను జిల్లా విద్యా ధికారి జగన్మోహన్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ పదవ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్టులు నిర్వహించడం అభినందనీ యమని, విద్యార్థులందరూ ఈ పోటీ పరీక్షలు రాసి వచ్చే పబ్లిక్ పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. అనంతరం ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు గుండెల్లి కళ్యాణ్ కుమార్,మల్లారపు ప్రశాంత్ లు మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పదవ తరగతి చదువు తున్న విద్యార్థులకు ప్రతి సంవత్సరం టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తామని ఈనెల 24,25 తేదీలలో జిల్లా వ్యాప్తంగా టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నామని తెలి పారు. ఈనెల 24న సిరిసిల్ల డివిజన్,25న వేములవాడ డివిజన్ వ్యాప్తంగా టాలెంట్ టెస్ట్ ఉంటుందని ఈ టాలెంట్ టెస్టు పరీక్ష రుసుము 30 రూపా యలు ఉంటుందని తెలిపారు. ఈ టెస్ట్‌లో పాల్గొనే విద్యార్థులు ఫిబ్రవరి 23వ తేదీ లోపు ఎస్ఎఫ్ఐ నాయకులకు లేదా సంబంధిత పాఠశాలలో పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు జాలపల్లి మనోజ్ కుమార్,జిల్లా కమిటీ సభ్యులు కడారి శివ, నాయకులు రాబిన్సన్,సాయి చరణ్,సాయి భరత్ తదితరులు పాల్గొన్నారు.

## చిత్రపటాల రూపంలో గ్రామ అభివృద్ధి సమస్యలపై..

### - వ్యవసాయ కళాశాల విద్యార్థుల గ్రామ భాగస్వామ్య పరిశీలన

**సూర్య బోయినపల్లి**



తడగొండ గ్రామంలో సిరిసిల్ల ప్రభుత్వ వ్యవ సాయ కళాశాల, విద్యార్థులు ఎండి పర్వీన్, రంగు వర్ష, ఎండి సల్మాని, మాలోతు తేజస్విని, నవ్య శ్రీ ఆధ్వర్యంలో గ్రామీణ భాగస్వామ్య పరిశీలన అంచన వేశారు. పరిశీలనలో భాగంగ గ్రామంలో తిరిగి వివిధ వనరులను, సమస్యలను, అభివృద్ధి పనులను గమనించి మంగళవారం గ్రామ పంచాయితి ఆవరణలో చిత్రపటాల రూపంలో అభివృద్ధి పనులు, గ్రామంలో కల వనరులు, సమస్యలు గ్రామ రైతులకు వివరించారు. ఇట్టి కార్యక్రమంలో రైతులు, గ్రామ తాజమాజీ సర్పంచ్ చిందం రమేష్, తాజా మాజీ ఎంపీటీసీ ఉయ్యాల శ్రీనివాస్, కావు సంఘం అధ్యక్షులు బుర్ర రాజు, రెడ్డి సంఘం అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి, ఫ్యాక్స్ డైరెక్టర్ గుడి శ్రీనివాస్ రెడ్డి, మాజి వార్డు సభ్యులు మిల్కుల శ్రీనివాస్, అభ్యుదయ రైతులు అమిదాల లక్ష్మరెడ్డి, ముదాం కమలాకర్, అమిదాల రాజి రెడ్డి, చేపూరి మహేష్, శిలం శ్రీనివాస్ రెడ్డి, గోగురి చెంద్రారెడ్డి, తడగొండ రాజేష్, గుడి లక్ష్మారెడ్డి, సారబుడ్ల నరసింహారెడ్డి, రేండ్ల గంగరాజు,పొన్నం తిరుపతి, సాకేత్ రెడ్డి పాల్గొన్నారు.

## సాయి ప్రగతి విద్యానికేతన్‌లో శ్రీకాంత్ డెంటల్ ఉచిత వైద్య శిబిరం

**సూర్య, సెంటినరీ కాలనీ**




రామగిరి మండ లం బేగంపేట గ్రామంలోని సాయి ప్రగతి విద్యానికేతన్ (ఎస్.పీ.వి) పాఠశాలలో మంగళవారం గోదావరిఖని శ్రీకాంత్ డెంటల్ హాస్పిటల్ ఆధ్వ ర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం జరిగింది. కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి, ప్రధానోపాధ్యాయులు బర్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ ఉచిత డెంటల్ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయగా డా.సిరి చందన (బీడీఎస్) వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 150 మంది విద్యారు ౖలకు, 50 మంది వారి తల్లిదండ్రులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులకు నోటి ఆరోగ్యం సంపూర్ణ ఆరోగ్యం కు రక్షణ అని తెలిపారు. దంత సమస్యలు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలిపి, ప్రతి ఒక్కరూ రోజుకు రెండు సార్లు బ్రష్ చేయాలని సూచించారు. అలాగే ప్రతి ఆరు నెలల కొకసారి దంత వైద్యుని కలవాలని సూచించారు. దంత సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న పిల్లలకు ఉచితంగా టూత్ పేస్ట్, మందులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ అనిల్ కుమార్ రెడ్డి, రంజిత్ రెడ్డి, ఇంచార్జ్ ప్రశాంతి, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రాజన్న భక్తుల సౌక్యార్థం మహా శివరాత్రికి బ్రేక్ దర్శనం

**సూర్య వేములవాడ**

వేములవాడ పట్టణంలో జరిగే మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తుల సౌకర్యార్థం 300 రూపాయలతో కూడిన ప్రత్యేకమైన బ్రేక్ దర్శనం కల్పించ నున్నారు. ఈ సందర్భంగా బ్రేక్ దర్శన క్యూలైన్లను ఆలయ ఈఈ రాజే శ్వర్, డీఈ మైపాల్ రెడ్డి, ఏఈ రామ్ కిషన్ రావు మంగళవారం పరిశీ లించారు. స్వామి వారి దర్శనానికి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## విలేఖరుల శ్రమదానం

### - గుంతను పూడ్చిన విలేఖరులు

**సూర్య, ఎల్లారెడ్డిపేట**

పదిర బ్రిడ్జిపై పెద్ద గుంత ఏర్పడి నిత్యం ప్రయాణికులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇది గమనించిన ఎల్లారెడ్డిపేట జర్నలిస్టులు ప్రెస్ క్లబ్ అధ్య క్షులు గౌరీ శంకర్ ఆధ్వర్యంలో శ్రమదానం చేశారు. రోడ్డుపై ఉన్న గుంత ను సిమెంట్ కాంక్రీట్‌తో పూడ్చివేశారు. ఈ సందర్భంగా గౌరి శంకర్ మాట్లాడుతూ బ్రిడ్జి పైన పెద్దగుంత ఏర్పడడంతో వస్తూ వెళ్లే వాహన దారులు గుంతల్లో పడి గాయాలపాలయ్యారన్నారు. దీంతో ప్రెస్ క్లబ్ సభ్యు లు అందరు కలిసి గుంతను పూడ్చినట్లు తెలిపారు. ప్రెస్ క్లబ్ సభ్యులను పలువురు అభినందించారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

**సూర్య తంగళ్లపల్లి**

అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తే ఎంతటి వారైనా సరే ఉపేక్షించే ప్రసక్తి లేదని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ జయంత్ కుమార్ అన్నారు.

## రాష్ట్రస్థాయి కుంగ్ ఫూ కరాటే పోటీలలో గోల్డ్ మెడల్స్ సాధించిన నరేంద్ర విద్యార్థులు

**సూర్య రాజన్న సిరిసిల్ల**



రాజన్న సిరిసిల్ల జిల్లాలో రాష్ట్రస్థాయి కరాటే కుంగ్ ఫూ పోటీలలో గోల్డ్ మెడల్స్ సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ గంగాధర రాజేశం తెలిపారు. సిరిసిల్ల జిల్లాలో జరిగిన స్పార్క్ కుంగ్ ఫూ అకాడమీ అఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే పోటీలలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొనగా ఇందులో నరేంద్ర విద్యాలయం నుండి ఆరవ తరగతి విద్యా ర్థులు ఎస్. నందిత్, పిట్టల తేజ గోల్డ్ మెడల్ సాధించగా, ఎ.ఆశీస్ విద్యార్థి బ్రోంజ్ సాదించిన్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు కరాటే తో పాటు, యోగ,మెడిటేషన్ వంటి అంటే వాటిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమా లతో పాటు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామన్నారు. చదువుతోపాటు విద్యార్థులకు అన్ని రంగాలను అవగాహన పెంచుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల కరస్పాండెంట్ జి గోపాల్ రెడ్డి, కరాటే మాస్టర్ విష్ణు, అధ్యాపక బృందం విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**



తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమించిన ఉద్యమకా రులకు ఇచ్చిన హామీల ను నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడు వెంగళ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోస్ట్ కార్డుల ద్వారా విజ్ఞప్తి చేశారు. సిరిసిల్ల ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వచ్చే అసెంబ్లీ సమావేశాలలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేస్తూ ప్రతి ఉద్యమకారుడికి 250 గజాల స్థలాన్ని, ఉద్యమ కారుల కు గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ కారులు ఆకునూరి శంకరయ్య,వెంగళ లక్ష్మణ్,కుంబాల మల్లారెడ్డి, గజబింకర్ రాజ న్న, శంకర్,కొక్కుల ఆంజనేయులు,బింగి ఇజ్జగిరి,కొల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నీ అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

**సూర్య బోయినపల్లి**



చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఊట్కూరి నరేందర్ రెడ్డికి మద్దతుగా బోయినపల్లి మండల కేంద్రంలో పట్టభద్రుల వద్దకు వెళ్లి మొదటి ప్రాధా న్యత ఓటు ఉట్కూరి నరేందర్ రెడ్డి కి వేసి గెలిపించగలరని కోరడం జరి గింది. ఈ కార్యక్రమంలో బోయినపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వన్నెల రమణ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి,బోయినపల్లి తాజా మాజీ ఎంపీటీసీ సంబ లక్ష్మి రాజము, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఏనుగుల అనిల్ కుమార్, మండల కాంగ్రెస్ నాయకులు నాగుల వంశీ గౌడ్,నజీర్, రాజశేఖర్, మహిపాల్ రెడ్డి, ఎండీ రఫీ, మండల నరేష్, మహేందర్, బోయిని పర్శరాములు, సుధాకర్ రెడ్డి, రాంచందర్ రెడ్డి, బోయిని మల్లేశం, సాయి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కో-ఆర్డినేషన్ జిఎంకు ఈడిగా అదనపు బాధ్యతలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో పనిచేసే కో-ఆర్డినేషన్ జిఎం ఎస్.డి.ఎం. సుభానికి ఈడిగా అదనపు బాధ్య తలు అప్పగిస్తూ సిఅండ్ఎండి నేనావత్ బలరాం నాయక్ ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో రైల్వే విభాగం నుంచి డిప్యూటేషన్ పై ఇక్కడ పనిచేసిన జె.ఆల్విన్ ప్రమోషన్ పై తిరిగి రైల్వే కి వెళ్లారు. దీంతో (కో-ఆర్డినేషన్) జిఎం ఎస్.డి.ఎం. సుభానికి ఈడిగా అదనపు బాధ్యతలు అప్పగించారు.